**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 248 | సోమవారం 18- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జిలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## హాట్ టాపిక్‌గా మారిన విశాల్ ఎక్స్ పోస్టు..

**చెన్నై: మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మే 10వ తేదీన తమిళనాడు ముఖ్యమంత్రిగా టీవీకే అధినేత విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. విజయ్‌తో పాటు మరో 9 మంది మంత్రులు ప్రమాణం చేశారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ వారికి మంత్రిత్వ శాఖలు కేటాయిస్తూ ప్రకటన జారీ చేశారు. అయితే, తాజాగా ఈ శాఖల కేటాయింపు తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో ఒక్కసారిగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మంత్రిగా రాజ్ మోహన్‌కి ఫిల్మ్ టెక్నాలజీ ‌ఢ సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖ సహా పాఠశాల విద్య, తమిళ భాష, సంస్కృతి అభివృద్ధి వంటి పలు శాఖలు కేటాయించారు. అయితే, రాజ్ మోహన్‌కి సినిమాటోగ్రఫీ శాఖ అప్పగించడంపై ప్రముఖ సినీ హీరో విశాల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం విజయ్‌ని ఉద్దేశిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఫిల్మ్ టెక్నాలజీ శాఖను సినీ రంగంపై అనుభవం లేని వ్యక్తికి అప్పగించడం నిరాశ కలిగించిందని విశాల్ అన్నారు. సినీ

2లో



## మౌనమెందుకు మోదీ

**ఢిల్లీ, మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. పేపర్ లీక్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై నిప్పులు చెరిగారు. తాజాగా ప్రధాని మోదీకి మరోసారి పలు ప్రశ్నలు సంధిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయకపోవడం, ప్రధాని మౌనంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ పోస్టు..

‘నీట్ 2024 పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు కేంద్రం కమిటీని

2లో

## విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే లక్ష్యం



**అమరావతి, మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాబో యే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వినియోగదారులకు భారీ ఊరటనిస్తూ యూనిట్‌కు రూపాయి చొప్పున ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ‘దేశంలో ట్రూఅప్ పేరిట ఛార్జీలు పెరుగుతుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ట్రూడౌన్ విధానం ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన తప్పుడు విధానాల వల్ల విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంస్కరణలు, ప్రక్షాళన చర్యల వల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయి. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పునరుద్పాదక విద్యుత్ రంగాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు.. కేంద్ర ప్రభుత్వంతో జరిపిన ప్రత్యేక సంప్రదిం పుల కారణంగా ఆంధ్ర ప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో 20

2లో




# ప్రపంచస్థాయి టెక్ హబ్‌గా అమరావతి

**అమరావతి, మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. సురక్షిత కమ్యూనికేషన్లు, విశ్వాసనీయ డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ భద్రత భవిష్యత్తు ప్రపంచానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడిందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు.

అత్యాధునిక పరిశోధనలు..

ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ – ఏపీ, సీ–డాట్, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో దేశంలోనే మొట్టమొదటి ‘క్వాంటం–సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్’ ఏర్పాటు కానుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కమ్యూనికేషన్స్, సైబర్‌స్పేస్ భద్రత రంగాల్లో అత్యాధునిక పరిశోధనలు చేపట్టనున్నారని అన్నారు. ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభించిన క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీల తర్వాత ఇది మరో కీలక మైలురాయి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ టెస్ట్ బెడ్ ద్వారా క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫొటోనిక్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీలు, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధనలు, పరీక్షలు నిర్వహించనున్నారని వెల్లడించారు.

ప్రపంచస్థాయి కేంద్రంగా అమరావతి..

ఈ కార్యక్రమం ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ సాంకేతికతల అభివృద్ధికి ఊతమివ్వనుందని సీఎం వ్యాఖ్యానించారు. ఆధునిక టెక్నాలజీలు, డీప్‌టెక్ ఇన్నోవేషన్, అధునాతన తయారీ రంగాల్లో అమరావతిని ప్రపంచస్థాయి కేంద్రంగా నిలబెట్టడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా కొత్త అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. భవిష్యత్తు ప్రపంచాన్ని ప్రభావితం చేసే క్వాంటం టెక్నాలజీ,

2లో

## హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తాం



**విశాఖపట్నం (గాజువాక), మే 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహానాడు రద్దుపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో ఇంధన వనరులు ఆదా చేసుకునే నేపథ్యంలో భాగంగా నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఆలోచనతో, సీఎం చంద్రబాబు ఏకీభవిస్తూ మహానా డును రద్దు చేశారని వెల్లడించారు. కోవిడ్ లాంటి సమయంలో వర్చువల్ మహానాడును ఏర్పాటు చేశామని ప్రస్తావించా రు. ఇప్పుడు మహానాడు కార్యక్రమానికి రూ.5 నుంచి రూ.10 కోట్లు ఖర్చుతో కూడుకున్న విషయమని, అలాగే దాదాపుగా పదివేల వాహనాలు మహానాడుకు చేరుకుంటాయని చెప్పుకొచ్చారు. ఇంధన వనరులు ఆదా చేసుకోవడం కోసం ప్రతి నియోజకవర్గంలో హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహిస్తామని వివరించారు. 1848 భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రాంగణ ంలో పార్టీకి చెందిన 68 మంది సీనియర్ నేతలతో కూడిన బృందం మహానాడు సందర్భంగా దిశాని ర్దేశం చేస్తారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## ఏపీ యువతతో క్వాంటమ్ విప్లవం

**అమరావతి, మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** క్వాంటమ్ టెక్నాలజీకి అమరావతి కేంద్రమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. యువ భారతీయులు అమరావతిలో క్వాంటమ్ టెక్నాలజీ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతామని అంటున్నారని పేర్కొన్నారు. గుంటూరుకు

2లో

## 20 మందితో కొత్త క్యాబినెట్..



**తిరువనంతపురం, మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేరళలో యూడీఎఫ్ కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్, మరో 20 మంది క్యాబినెట్ మంత్రులు మే 18న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన జాబితాను సతీశన్ ఆదివారంనాడు లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌కు సమర్పించా

2లో


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## హాట్ టాపిక్‌గా మారిన విశాల్ ఎక్స్ పోస్టు..

పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సమస్యల్లో ఉందని.. నిర్మాతలు, ప్రొడక్షన్ హౌస్‌లకు ఉపశమనం అవసరమని పేర్కొన్నారు. సినీ రంగంలో 30 ఏళ్ల అనుభవం ఉన్న సీఎం విజయ్ ఈ సమస్యలను బాగా అర్థం చేసుకోగలరని విశాల్ అభిప్రాయపడ్డారు. సినీ రంగం గురించి ఏ మాత్రం అవగాహన లేని వ్యక్తికి సమస్యలను ఎలా తెలియజేయగలమని అన్నారు. మంత్రి రాజ్ మోహన్‌ని తక్కువ చేయడం తన ఉద్దేశం కాదని, ఇది కేవలం తన అభిప్రాయం మాత్రమే అంటూ ఎక్స్ వేదికగా విశాల్ పోస్టు పెట్టారు.

తమిళనాడు ప్రభుత్వానికి హీరో విశాల్ కీలక సూచనలు..

1. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో టికెటింగ్ వ్యవస్థను తీసుకురావాలి. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు ప్రేక్షకులకు టికెట్‌పై అదనపు భారం తగ్గుతుంది.
2. 'వన్ ఇండియా-వన్ ట్యాక్స్' విధానానికి విరుద్ధంగా ఉన్న లోకల్ బాడీ ట్యాక్స్‌ను రద్దు చేయాలి.
3. చిన్న సినిమాలకు ఇచ్చే సబ్సిడీని ప్రతి ఏడాది పెంచాలి.

అరుణ్ విజయ్ ఎక్స్ పోస్ట్..

హీరో విశాల్ వ్యాఖ్యలపై నటుడు అరుణ్ విజయ్ పరోక్షంగా స్పందించారు. విశాల్ పేరు ప్రస్తావించకుండానే ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రజల విశ్వాసంతో దళపతి విజయ్ ముఖ్యమంత్రి అయ్యారని.. ఆయన నిర్ణయాలను గౌరవించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని ఎన్నికై వచ్చిన తర్వాత నచ్చినట్లు నిర్ణయాలు తీసుకోవచ్చన్నారు. విజయ్ సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తే కాబట్టి సమస్యలను కచ్చితంగా అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. ముందుగానే విమర్శలు చేయకుండా ఫలితాల కోసం వేచి చూడాలని అరుణ్ విజయ్ చెప్పుకొచ్చారు. కాగా, ఈ వ్యవహారం ప్రస్తుతం తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# మౌనమెందుకు మోదీ

కూడా ఏర్పాటు చేశారు. నీట్ 2026లోనూ పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. అయినా సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ మళ్లీ దర్యాప్తు చేస్తోంది. మరో కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

మోదీ గారూ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి సమాధానం చెప్పండి. పేపర్ లీక్ ఘటనలు పదేపదే ఎందుకు జరుగుతున్నాయి?. ఈ పరీక్షా పత్రాల లీక్‌పై మీరు ఎప్పుడూ ఎందుకు మౌనం వహిస్తున్నారు?. పదేపదే విఫలమవుతున్న విద్యాశాఖ మంత్రిని ఎందుకు తొలగించడం లేదు?' అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు.

## ప్రపంచస్థాయి టెక్ హబ్ గ అమరావతి

సైబర్ భద్రత రంగాల్లో రాష్ట్ర యువతకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించే వేదికగా ఇది నిలవనుందని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్‌కు సహకరిస్తున్న అన్నిసంస్థలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్ట్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే లక్ష్యం

లక్షల ప్రధానమంత్రి సూర్యఘర్ కనెక్షన్లు మంజూరయ్యాయి. సామాన్యుడికి సైతం నాణ్యమైన, అంతరాయం లేని కరెంటును అత్యంత తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ప్రభుత్వం అడుగులు వేస్తోంది' అని మంత్రి పేర్కొన్నారు.

## ఏపీ యువతతో క్వాంటమ్ విప్లవం

చెందిన రిక్షాడ్రైవర్ కుమార్తె పల్లవి కాయాల క్వాంటమ్ రంగంలో ప్రతిభ కనబరుస్తోందని తెలిపారు. టెన్త్‌లో 600/600 మార్కులు సాధించిన పల్లవి ఇప్పుడు శిక్షణ పొందిన ఇంజినీర్ అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టు పెట్టారు. ముంబై నుంచి అమరావతికి వచ్చిన గోపాల్ జోషి క్వాంటమ్ ఆపరేషన్స్‌లో సేవలు అందిస్తున్నారని తెలిపారు.ప్రముఖ భారతీయ విద్యాసంస్థల్లో పరిశోధనలు చేసిన నాగలక్ష్మయ్య... అధునాతన సిస్టమ్స్ అభివృద్ధి చేస్తున్నారని మంత్రి లోకేశ్ వివరించారు. నగరం పూర్తికాకముందే అమరావతికి శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఆకర్షితులు అవుతున్నారని వెల్లడించారు. అమరావతిపై యువతలో పెరుగుతున్న నమ్మకం, ఆశయాలకు ఇది నిదర్శనమని ఉద్ఘాటించారు. భారత్‌లో ఎదుగుతున్న డీప్ టెక్ హబ్‌గా అమరావతిని ఎకనామిక్ టైమ్స్ గుర్తించిందని తెలిపారు. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లకు అమరావతి కొత్త అవకాశాల వేదిక అని వ్యాఖ్యానించారు. భారత భవిష్యత్తు టెక్నాలజీల రూపకల్పనలో ఏపీ యువత కీలక పాత్ర పోషించనుందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## 20 మందితో కొత్త క్యాబినెట్..

రు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది.

కొత్త మంత్రుల వీరే

సతీశన్ మంత్రివర్గంలో రమేష్ చెన్నితాల, కె.మురళీధరన్, కేపీసీసీ చీఫ్ సన్నీ జెసెఫ్ సహా పలువురు కాంగ్రెస్ నేతలకు చోటు దక్కింది. కేరళ అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నేత తిరువాంచూర్ రాధాకృష్ణన్, డిప్యూటీ స్పీకర్‌గా షానిమోల్ ఉస్మాన్‌ను ఎంపిక చేశారు. కేరళం కొత్త సీఎం ఎవరనే దానిపై మే 4వ తేదీ నుంచి సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. కేసీ వేణుగోపాల్, గత అసెంబ్లీలో కాంగ్రెస్ విపక్ష నేత వీడీ సతీశన్, సీనియర్ నేత రమేష్ చెన్నితాల పేర్లను అధిష్టానం పరిశీలించింది. ఎట్టకేలకు మే 14న సతీశన్‌ను సీఎల్పీ నేత, తదుపరి సీఎంగా ఏఐసీసీ ప్రకటించడంతో సస్పెన్స్‌కు తెరపడింది. ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట రెండు వంతులకు పైగా మెజారిటీని యూడీఎఫ్ సాధించింది. మొత్తం 140 స్థానాల్లో 102 స్థానాల్లో గెలిచింది. అధికార ఎల్‌డీఎఫ్ 35 సీట్లకే పరిమితమైంది. బీజేపీ 3 సీట్లు దక్కించుకుంది.

## బాపట్ల జిల్లా కేంద్రంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) గోదామును పరిశీలించిన:జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్

**ది 17 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్).** ఈవీఎంల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం బాపట్ల జిల్లా కేంద్రంలో భద్రపరిచిన ఈవిఎంల గోదామును జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఈవీఎంలను అత్యంత భద్రతతో భద్రపరచడం జరిగిందని తెలిపారు. గోదాములో 24 గంటల భద్రతా పర్యవేక్షణ కొనసాగుతోందని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ద్వంద్వ తాళాల విధానం, అగ్నిమాపక పరికరాలు తదితర అంశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నెల మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదామును ఓపెన్ చేసి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కూడా ఈవీఎంల నిర్వహణలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని




తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, ఎలెక్షన్ పర్యవేక్షకులు షఫి తదితరులు ఉన్నారు.

## యధావిధిగా సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) నిర్వహించడం జరుగుతుంది : ఆదివారం ఒక ప్రకటనలో తెలిపిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

- నడవలేని, మంచాలకు పరిమితం అయ్యి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎవ్వరు కూడా పి జి ఆర్ ఎస్ కు తీసుకురాకండి.
- పిజిఆర్ఎస్ కు ద్విచక్ర వాహనాల పై వచ్చే వారు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకొని రావాలి.
- మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.



**ది 17 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్).** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటలవరకు గతం లో పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పరిష్కరం పై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తప్ప కుండా హాజరు కావాలన్నారు. అర్జీదారులు అందజేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పడకేసిన పారిశుద్ధ్యం.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కూటమి పాలన- డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ) :**పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "గుడ్ మార్నింగ్ నరసరావుపేట" కార్యక్రమంలో స్థానిక 30వ వార్డులో పారిశుద్ధ్య పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది.సైకిల్ పై వార్డులో పర్యటించిన గోపిరెడ్డి మురుగు కాలువలను నెలల తరబడి శుభ్రం చేయకపోవడం, చెత్తను సమయానికి సేకరించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.చెత్త,మురికి వలన వస్తున్న దుర్వాసనతో చిన్నపిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారని స్థానికులు తమ సమస్యలను వివరించినట్లు తెలిపారు.గతంలో నగర దీపికల ద్వారా ప్రతి వార్డులో పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించేవారని ప్రస్తుతం ఆ వ్యవస్థ లేకపోవడంతో పరిస్థితి దారుణంగా మారిందన్నారు. వెంటనే నగర దీపికలను నియమించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో అనధికారిక విద్యుత్ కోతలు పెరిగిపోయాయని వేళాపాలా లేని కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ప్రీపెయిడ్ కరెంటు మీటర్ల అమలుకు సిద్ధమవుతుండడం ప్రజలపై అదనపు భారం మోపే చర్య అని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రజా సమస్యలను



పట్టించుకోవడం లేదని విమర్శించారు.ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని లేకపోతే ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సామూహిక అత్యాచారం, బెదిరింపులతో ఇద్దరి ఆత్మహత్య..

**మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లాలో హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. సంవత్సరాల పాటు సామూహిక అత్యాచారం, బెదిరింపులు ఎదుర్కొన్న ఇద్దరు సోదరీమణులు రెండు నెలల వ్యవధిలో ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిజోధ్‌పూర్‌కు సమీపంలోని ఓ గ్రామానికి చెందిన ఓ యువతి స్నానం చేస్తున్నప్పుడు స్థానిక ఈ-మిత్ర సేవా కేంద్రం నిర్వాహకుడు వీడియోలు తీశాడు. వాటితో ఆమెను బెదిరించి లొంగదీసుకున్నాడు. ఆమెతో శారీరక వాంఛ తీర్చుకున్నాడు. అనంతరం మరో ఏడుగురితో కలిసి ఆ యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు.



దాదాపు నాలుగేళ్ల పాటు వారు ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించారు. డబ్బులు కూడా తీసుకున్నారువారి వేధింపులు భరించలేక బాధిత మహిళ ఈ ఏడాది మార్చి 20న ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత బాధిత మహిళ సోదరిపై నిందితులు బెదిరింపులకు దిగారు. అక్క వీడియోలను బయటపెడతామని బెదిరిస్తూ తనపై కూడా అత్యాచారాలు కొనసాగించారని ఆమె ఆరోపించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసప్పటికీ, నిందితులపై కఠిన చర్యలు తీసుకోలేదు (న్యాయం కోసం పలుమార్లు పోలీసులను ఆశ్రయించినా స్పందన లేకపోవడంతో సోదరి తీవ్ర నిరాశకు గురైంది. శుక్రవారం ఆమె నీటి ట్యాంక్ పైకి ఎక్కి నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. అనంతరం విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించింది. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించడంతోనే ఇద్దరు యువతుల ప్రాణాలు పోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరికొందరిని విచారిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే కేసులో పోలీసుల వ్యవహారంపై శాఖాపరమైన విచారణ కూడా చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.

# సైకిల్ ఎక్కిన రాజకీయాలు.. నరసరావుపేటలో అధికార-ప్రతిపక్ష నేతల హల్‌చల్





**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ):** నరసరావుపేట పట్టణంలో ఆదివారం రాజకీయ వాతావరణం సైకిల్ పర్యటనలతో కాసేపు ప్రత్యేక ఆకర్షణగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకేసారి సైకిళ్లపై ప్రజల్లోకి వెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలకు చేరువ కావడమే లక్ష్యంగా ఇరు వర్గాల నేతలు వేర్వేరు అంశాలతో సైకిల్ యాత్రలు నిర్వహించారు.

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు, ఆరోగ్యకర జీవనశైలి వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "పెట్రోల్ వాహనాలు వద్దు -- సైకిల్ ముద్దు" అనే నినాదంతో ర్యాలీ కొనసాగింది. పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కూడా పట్టణంలోని పలు వార్డుల్లో సైకిల్‌పై పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, పారిశుద్ధ్య లోపాలు, మౌలిక వసతుల కొరతపై స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై కూడా ఆయన ఆరా తీశారు.

ఒకే రోజు అధికార, ప్రతిపక్ష నేతలు సైకిల్ పర్యటనలు చేపట్టడం రాజకీయంగా ఆసక్తికర పరిణామంగా మారింది. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి సైకిల్‌ను ప్రతీకగా ఎంచుకోవడం ప్రస్తుతం నరసరావుపేట రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా నిలిచింది.

# డిఎస్పీ కార్యాలయంలో పాస్ పోర్ట్ అప్పగించిన విడదల రజిని.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ.)**–ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో హైకోర్టు ఆదేశాల మేరకు చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విడదల రజిని తన పాస్ పోర్ట్ ను నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావుకు ఆదివారం అప్పగించారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన ఒక తెలుగుదేశం పార్టీ నాయకుడు రజనీపై ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టడంతో అందులో భాగంగా ఆమె దేశం విడిచిపెట్టి ఎటు వెళ్లకూడదని నిబంధనతో పోర్ట్ ను డిఎస్పీ కార్యాలయంలో అప్పచెప్పాలని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు రజనీ డిఎస్పి కార్యాలయానికి వచ్చి డిఎస్పి హనుమంతరావు కు తన పాస్ పోర్ట్ ను అప్పగించారు. ఆమె వెంట పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పంజాబ్ కింగ్స్‌కు మరో ఓటమి.

**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొడుతోంది. అద్భుతమైన ప్రదర్శనలతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. 223 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్.. పూర్తిగా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. దీంతో ఆర్సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. శశాంక్ సింగ్(56) హాఫ్ సెంచరీ చేసినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. కూపర్ కనోలీ(37), సూర్యాంశ్(35), స్టోయినిస్(37), అజ్మతుల్లా(14) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ప్రియాంశ్ ఆర్య(0), ప్రభ్‌సిమ్రన్ సింగ్(2), శ్రేయస్ అయ్యర్(1) తీవ్రంగా విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 3, భువనేశ్వర్ కుమార్ 2, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, షెఫర్డ్ తలొక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఆర్సీబీ 18 పాయింట్లతో ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. మరోవైపు పంజాబ్ కింగ్స్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(58; 37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), వెంకటేశ్ అయ్యర్(73లి; 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. బెథెల్(11) మరోసారి విఫలమయ్యాడు. దేవదత్ పడిక్కల్(45; 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), టిమ్ డేవిడ్(28; 12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంత సేపు దూకుడుగా ఆడారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ 2, అర్ష్‌దీప్ సింగ్, చాహల్ తలొక వికెట్ పడగొట్టారు.



# పేరుకుపోతున్న అర్జీలు

## అధికారుల అలసత్వం, సిబ్బంది కొరతే కారణం – కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు

**మే 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భూ సమస్యలకు పారదర్శకంగా, వేగంగా పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ క్లినిక్‌లకు జిల్లాలో స్పందన బాగానే ఉన్నప్పటికీ అర్జీల పరిష్కారంలో మాత్రం వెనుకబడినట్టు తెలుస్తోంది. రీసర్వే లోపాలు, సరిహద్దు వివాదాలు, భూ వర్గీకరణ, కబ్జాలు వంటి దీర్ఘకాలిక సమస్యలపై అందిన అర్జీల్లో చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అధికారుల అలసత్వం, సిబ్బంది కొరత వల్ల అర్జీలకు సత్వర పరిష్కారం దక్కడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గత వైసీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. భూముల సమగ్ర సర్వే నెపంతో గత పాలకులు ప్రభుత్వ, ప్రైవేటు భూముల రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ పరమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే పీజీఆర్ఎస్‌లో పాటు రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. గత ఏడాది డిసెంబరు 29వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఇప్పటి వరకు నిర్వహించిన 14 రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా అధికారులు పెద్ద సంఖ్యలో వినతులను స్వీకరించారు. రెండు రెవెన్యూ క్లినిక్‌లు రద్దయ్యాయి. జిల్లాలో రెవెన్యూ క్లినిక్‌లకు మొత్తం 1,885 అర్జీలు అందాయి. వీటిలో 827 అర్జీలు అర్జీలకు మాత్రమే పరిష్కారం చూపారు. 442 తిరస్కరణకు గురికాగా, 616 పెండింగ్‌లో ఉన్నాయి.

**పరిష్కారం అంతంతమాత్రమే..**

రెవెన్యూ క్లినిక్‌లకు అందుతున్న భూ సంబంధిత సమస్యలు క్లిష్టంగా ఉండడం, క్షేత్రస్థాయి పరిశీలనలు సరిగ్గా జరగకపోవడం వంటి కారణాల వల్ల అందిన ఫిర్యాదుల్లో కొద్ది శాతం మాత్రమే పరిష్కారమవుతున్నాయి. సాధారణంగా రీసర్వేలో లోపాలు, నిషేధిత భూములు (22ఎ) జాబితా నుంచి తొలగింపు, విస్తీర్ణ సవరణలకు సంబంధించిన అర్జీలు ఎక్కువ సంఖ్యలో అందుతున్నప్పటికీ, వాటికి స్పష్టమైన పరిష్కారం లభించకపోవడంతో ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కు అందిన అర్జీలను గ్రామ స్థాయికి కూడా ఆన్‌లైన్ ద్వారా విస్తరించారు. స్థానికంగా తహశీల్దార్ల ఆన్‌లైన్ రికార్డుల్లో రెవెన్యూ క్లినిక్‌లలో అందే అర్జీలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అయితే అధికారుల అలసత్వం, సిబ్బంది కొరత వల్ల అర్జీలకు సత్వర పరిష్కారం దక్కడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రీసర్వే లోపాలు, సర్వే నంబర్లు తప్పుగా నమోదుకావడం, భూ వర్గీకరణ, విస్తీర్ణ సవరణలు, సరిహద్దు వివాదాలు, భూ కబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, తదితర సమస్యలపై అర్జీలు అందుతూనే ఉన్నాయి. మండల స్థాయిలో కొందరు రెవెన్యూ, సర్వే సిబ్బంది నిర్లక్ష్యమే దీనికి కారణమని తెలుస్తోంది. కొన్ని చోట్ల రెవెన్యూ క్లినిక్‌లకు అందుతున్న అర్జీల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది బేరాలు కుదుర్చుకుంటున్నారు. రెవెన్యూ క్లినిక్‌లు, ఇతరత్రా సందర్భాల్లో కార్యాలయాలకు అందుతున్న అర్జీలకు సైతం చేతులు తడిపితే గానీ పరిష్కారం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జిల్లాలో ఇద్దరు వీఆర్వోలు భూముల మ్యుటేషన్ కోసం అర్జీ పెట్టుకున్న వారి నుంచి లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికైనా జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టకపోతే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయే పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 'ఒక నెల– ఒక గ్రామం కార్యక్రమం' అమలు రెవెన్యూ క్లినిక్‌లకు అందుతున్న వినతులు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ప్రభుత్వం 'ఒక నెల– ఒక గ్రామం' కార్యక్రమాన్ని మే నెల నుంచి అమలు చేస్తోంది. ప్రతి మండలంలో నెలకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి గ్రామాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించనున్నారు. మొదటి వారంలో ఆ గ్రామంలో ఫిర్యాదులు స్వీకరిస్తారు. రెండో వారంలో క్షేత్రస్థాయిలో పురోగతిని పరిశీలిస్తారు. మూడో వారంలో సమస్య పరిష్కారానికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారు. నాలుగో వారం గ్రామ సభ నిర్వహించి పెండింగ్ ఫిర్యాదులు, న్యాయపరమైన ఇబ్బందులపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు.

# చెట్టు క్రిందే ముగిసిన జీవితం.. అనాథగా తనువు చాలించిన వృద్ధుడు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ)**–నరసరావుపేట పట్టణంలో హృదయాలను కలచివేసే విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గుంటూరు రోడ్డులోని స్వర్గపురి సమీపంలో ఉన్న బిల్డింగ్ మెటీరియల్స్ గోదాము వద్ద ఓ గుర్తుతెలియని వృద్ధుడు(సుమారు 75 సంవత్సరాలు) మృతి చెందిన స్థితిలో కనిపించాడు. స్థానికులు గమనించి వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

స్థానికుల కథనం ప్రకారం మృతుడు గత కొంతకాలంగా ఆ ప్రాంతంలోనే భిక్షాటన చేస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు. పగటి వేళల్లో రోడ్ల వెంట తిరుగుతూ భిక్ష అడిగి జీవనం గడిపే అతను రాత్రివేళల్లో సమీపంలోని చెట్ల కిందే నిద్రించేవాడని ఎవరితోనూ పెద్దగా మాట్లాడకుండా ఒంటరిగానే జీవితం గడిపేవాడని స్థానికులు గుర్తుచేసుకున్నారు.

ఆదివారం ఉదయం కూడా చెట్టు కిందనే పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు తొలుత నిద్రలో ఉన్నాడని భావించారు. అయితే ఎంతసేపటికీ కదలికలు లేకపోవడంతో దగ్గరకు వెళ్లి చూడగా మృతి చెందినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అక్కడకు చేరుకున్న టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

జీవితాంతం చెట్టు నీడనే ఆశ్రయంగా చేసుకున్న ఓ అనాథ వృద్ధుడు చివరకు అదే చెట్టు క్రిందే ప్రాణాలు విడవడం స్థానికులను తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది. సమాజంలో నిరాశ్రయుల దయనీయ పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ యూత్ సెల్ నెల్లూరు జిల్లా చైర్మన్ గాలిషేక్ ఖాదర్ బాషా



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ యూత్ సెల్ నెల్లూరు జిల్లా చైర్మన్ గా నెల్లూరు జిల్లా ఉప్పలపాడు మండలం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా గారు నియమితులయ్యారని ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ సంస్థ నేషనల్ చైర్మన్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగరి అనిల్ కుమార్ గారు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ సంస్థ కార్యాలయం న్యూఢిల్లీ నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి గారు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ కార్యాలయం కర్నూలు నుండి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా ఎంపికైన షేక్ ఖాదర్ బాషా గారు మాట్లాడుతూ సర్వ మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా భారత రాజ్యాంగం పట్ల క్రమశిక్షణబద్ధంగా రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకొనిజీవించాలని స్వేచ్ఛగా జీవించాలని మానవ హక్కుల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ చట్టాల గురించి అవగాహన కల్పించేలా విధులు నిర్వహిస్తామని తెలిపారు

# ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ గా సయ్యద్ నాగూర్ బాబు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నెల్లూరు జిల్లా వైస్ చైర్మన్ గా నెల్లూరు జిల్లా ఆనుమ సముద్రంపేట మండలం గ్రామానికి చెందిన సయ్యద్ నాగూర్ బాబు గారు నియమితులయ్యారని ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ సంస్థ నేషనల్ చైర్మన్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగరి అనిల్ కుమార్ గారు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ సంస్థ కార్యాలయం న్యూఢిల్లీ నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి గారు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ కార్యాలయం కర్నూలు నుండిఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా ఎంపికైన సయ్యద్ నాగూర్ బాబు గారు మాట్లాడుతూ సర్వ మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా భారత రాజ్యాంగం పట్ల క్రమశిక్షణబద్ధంగా రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకొనిజీవించాలని స్వేచ్ఛగా జీవించాలని మానవ హక్కుల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ చట్టాల గురించి అవగాహన కల్పించేలా విధులు నిర్వహిస్తామని తెలిపారు

# సినిమా



## అలాంటి వ్యక్తిని నా జీవితంలో చూడలేదు.

టాలీవుడ్ హాస్య నటుడు, కమెడియన్, హీరో, సహాయ నటుడు, విలన్ ఎలా ఏ పాత్రలోనైనా ఒదిగిపోయి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సునీల్. తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ఎంతో మంది జనాల హృదయాలు గెలుచుకున్నారు. ఇదిలా ఉంటే గతంలో ఓ ఇంటర్వ్యూలో సునీల్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. ఈ క్రమంలో సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరో గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆయన మరెవరో కాదు సూపర్ స్టార్ రజినీకాంత్. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 'సూపర్ స్టార్' అనగానే అందరికీ మొదటగా గుర్తొచ్చే పేరు రజినీకాంత్. కోట్ల సంఖ్యలో అభిమానులు, బాక్సాఫీస్‌ను షేక్ చేసే మార్కెట్, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్నప్పటికీ.. ఆయన వ్యక్తిత్వం మాత్రం ఎంతో సాధారణంగా ఉంటుంది. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో సునీల్ మాట్లాడుతూ రజినీకాంత్ గారి వ్యక్తిత్వం, ఆయన నడుచుకునే తీరు గురించి పంచుకున్న విషయాలు అందరి హృదయాలను టచ్ చేస్తున్నాయి.సినిమా సెట్స్‌లో ఎంత పెద్ద స్టార్ అయినా ప్రత్యేక వసతులు కోరుకోవడం సహజం. కానీ రజినీకాంత్ అలా కాదు. షూటింగ్ సమయంలో ఆయన అందరితో సమానంగా కలిసిపోతారు. క్యారవాన్ వదిలి బయటకు వచ్చి, సెట్స్‌లోని సాధారణ సిబ్బందితో కలిసి కింద కూర్చోవడానికి కూడా ఆయన ఏమాత్రం వెనుకాడరని అన్నారు. ఒక చెట్టు కిందో లేదా రాతి అరుగు మీదో సాదాసీదాగా కూర్చుని, యూనిట్ సభ్యులతో ముచ్చటించడం ఆయన గొప్పతనానికి నిదర్శమని చెప్పుకొచ్చారు. ఆయన అనుకుంటే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను కొనుగోలు చేయగలరు. కానీ, రజినీకాంత్ మెజారిటీ సమయం అంబాసిడర్ లేదా ఇన్నోవా వంటి సాధారణ వాహనాల్లో ప్రయాణించడానికే ఆసక్తి చూపిస్తారని తెలిపారు. ఆడి, బిఎమ్‌డబ్ల్యూ వంటి బ్రాండ్స్ కంటే కంఫర్ట్, సాధారణ జీవనశైలికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు.ఆయన అందరితో కలిసి భోజనం చేస్తారని, ఎక్కడైనా గట్టు కనబడితే అక్కడే వెళ్లి కూర్చుండిపోతారని పేర్కొన్నారు. లగ్జరీ కార్ల విషయంలోనూ రజినీకాంత్ నిరాడంబరత స్పష్టమవుతుంది. ఆడి కారును వద్దని, సాధారణ ఆర్టిస్టులకు ఉపయోగించే ఇన్నోవా కారు కావాలని ఆయన కోరారని సునీల్ వెల్లడించారు. అంబాసిడర్ కార్లు అందుబాటులో లేకపోవడంతో ఇన్నోవాను ఎంచుకున్నారని తెలిపారు. ఎంత స్టార్‌డమ్ పెరిగితే ఆయన అంతగా డౌన్-టు-ఎర్త్ అవుతారని, ఆయన సాధారణత్వం నిజంగా స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. కోట్ల ఆస్తులు, అంతటి స్టార్‌డమ్ ఉన్నా తలకెక్కించుకోకుండా, అందరినీ సమానంగా గౌరవించే గుణమే ఆయన్ను కేవలం ఒక నటుడిగానే కాకుండా, కోట్లాది మంది గుండెల్లో ఒక 'మహా మనిషి'గా నిలిపింది.



# మందార టీతో ఎన్నో లాభాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి, అలసట తగ్గింపు

వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి.

**రక్తపోటు, గుండె ఆరోగ్యానికి మేలు**

అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

**బరువు తగ్గించడంలో ఉపయోగం**

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.

**మధుమేహం, రోగనిరోధక శక్తికి మద్దతు**

కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో



సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది.

**మందార టీ తయారీ విధానం**

ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

# బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది.  ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# ఓడితే ప్లే ఆఫ్స్ నుంచి ఔట్..?

మొత్తానికి ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు చేరుకోవడంతో ప్రతి మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటివరకు 60 మ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి కాగా, ప్లే ఆఫ్స్ రేసులో నిలవడమే లక్ష్యంగా జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఆదివారం (సూపర్ సండే) అభిమానులకు డబుల్ ధమాకా ఇవ్వడానికి సిద్ధమైంది. నేడు జరిగే రెండు కీలక మ్యాచ్‌లను ఓసారి చూద్దాం.

**పంజాబ్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు..**

మధ్యాహ్నం జరిగే మొదటి పోరులో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పరాజయాల భారంతో సతమతమవుతున్న పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది. ధర్మశాల వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు చావో రేవో లాంటిదే.

ఆర్సీబీ సమీకరణం: ప్రస్తుతం 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా ఉన్న బెంగళూరు, ఈ మ్యాచ్‌లో గెలిస్తే అధికారికంగా ప్లే ఆఫ్స్ చేరిన మొదటి జట్టుగా నిలుస్తుంది. ఒకవేళ ఇక్కడ ఓడినా, తదుపరి మ్యాచ్‌లో గెలిచి ముందడుగు వేసే అవకాశం ఉంది.

పంజాబ్ పరిస్థితి: వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే పంజాబ్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఖచ్చితంగా గెలవాల్సిందే. ఈరోజు ఓడిపోతే మాత్రం టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్లే.

టాస్: టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాయల్ ఛాలెంజరస్ బెంగళూరు జట్టు బ్యాటింగ్ చేయనుంది.

**ఇరు జట్లు..**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయింగ్ : జాకబ్ బెథెల్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, వెంకటేష్ అయ్యర్, జితేష్ శర్మ(కెప్టెన్/కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, క్రునాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంపాక్ట్ ప్లేయర్లు: రసిఖ్ సలాం దార్, జోర్డాన్ కాక్స్, అభినందన్ సింగ్, స్వప్నిల్ సింగ్, కనిష్క్ చౌహాన్.

పంజాబ్ కింగ్స్ ప్లేయింగ్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), సూర్యాంశ్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.

పంజాబ్ కింగ్స్ ఇంపాక్ట్ ప్లేయర్లు: మార్కస్ స్టోయినిస్, జేవియర్ బార్ట్‌లెట్, విష్ణు వినోద్, ముషీర్ ఖాన్, ప్రవీణ్ దుబే




**ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (రాత్రి 7:30)..**

రాత్రి జరిగే రెండో మ్యాచ్‌లో ఫుల్ జోష్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టబోతోంది. ఈ మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.

రాజస్థాన్ వ్యూహం: ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకాలని పట్టుదలతో ఉంది.

ఢిల్లీ పట్టుదల: గత మ్యాచ్‌లో పంజాబ్‌ను ఓడించి మంచి ఫామ్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ప్లే ఆఫ్ రేసును మరింత ఉత్కంఠగా మార్చాలని చూస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం సంపుటి : 02 సంచిక : 167 సోమవారం 18- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## పొదిలిలో భగ్గుమన్న టిడిపి విభేదాలు...

### నడిరొడ్డుపై నాయకుల బాహబాహి...
### ఎమ్మెల్యే సమక్షంలోనే ప్రారంభమైన వివాదం...
### విస్మమయం వ్యక్తం చేస్తున్న ప్రజలు...
### స్వచ్ఛరథం పై రచ్చ....

క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....మార్కాపురంజిల్లా పొదిలి పట్టణంలో బహిరంగంగానే టిడిపి నాయకులు బాహబాహి తలపడ్డారు.

వైసిపికి చెందిన వ్యక్తికి స్వచ్ఛ రథం ఇచ్చారని ఒక నాయకుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా మళ్ళీ మాట్లాడదం అని చెప్పి పంపారు.

నాయకులు బయటకు వచ్చి ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటు చిలికిచిలికి వివాదంగా మారి చివరికి బహబాహితలపడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ వివాదంలో ఇద్దరు టిడిపి సినియర్లు ఒకరునొకరు కొట్టుకున్నారు.

బహిరంగంగా ఈ విధంగా కొట్టుకకుంటుండటంతో ప్రక్కన ఉన్న కార్యకర్తలు, పోలీసులు ప్రక్కకు లాగి సర్ది చెప్పి పంపారు.

ఎమ్మెల్యే కందుల శంకర కంటి వైద్య శిభిరం ప్రారంభించాడానికి పొదిలికి వచ్చారు. పర్యటనలో భాగంగా స్వచ్ఛ రథం కుడా ప్రారంభించారు.

ఈ వివాదం అక్కడ ప్రారంభమై ఎమ్మెల్యే వెళ్ళిన తరువాత బాహబాహి తలపడిన పరిస్థితి నెలకొంది.





ఈ వివాదాలకు ఎమ్మెల్యే చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు....

## గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నేరాలు నియంత్రణే లక్ష్యంగా ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా కార్డన్ ఢ సెర్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

### కార్డన్ ఢ సెర్చ్ లో 85 మోటార్ సైకిల్, రెండు ఆటోలు స్వాధీనం



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.... మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ పి. బాలమురళికృష్ణ , ఆధ్వర్యంలో మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ూు కాలనీ మరియు పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో ఆపరేషన్ వజ్రా ప్రహార్ లో భాగంగా కార్డన్ ఢ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు , అద్దంకి టౌన్ సిఐ సుబ్బరాజు, సంతమాగులూరు సిఐ శేషగిరీరావు, మేదరమెట్ల ఎస్పై మహమ్మద్ రఫీ , జె. పంగులూరు ఎస్పై వినోద్ కుమార్ , సంతమాగులూరు ఎస్ఐ పట్టాభిరామయ్య, మరియు సిబ్బంది 45 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు.

తనిఖీలలో భాగంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, గంజాయి కేసుల్లోని పాత ముద్దాయిల ఇళ్లు మరియు ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 85 మోటార్ సైకిల్, రెండు ఆటోలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు మరియు వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గంజాయిని పారదోలుదాం -- డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. దర్శి డిఎస్పీ శ్రీ పి.బాలమురళికృష్ణ గారు మాట్లాడుతూ గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడిన, ఎవరైనా అసాంఘిక/చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత వాహనాలు కొనుకోలు చేసే ముందు అన్ని డాక్యుమెంట్ లు సరిగా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.....

## సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.. అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా... ఈనెల 21 నుంచి జూన్ 4వ తేదీ వరకు జిల్లా లో జరగనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో ఆదివారం విద్యాశాఖ తోపాటు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యుత్ నీటి సౌకర్యం, అలాగే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లను లేకుండా చూడాలన్నారు. మార్కాపురం జిల్లాలో మొత్తం 22 కేంద్రాల్లో 9502 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయబోతున్నారని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. అదేవిధంగా సమస్యల కోసం 08592281275 టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఆయా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆర్ఐవో కె. ఆంజనేయులు, సభ్యులు రమణారెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్ వో రాహుల్, ఇతర అధికారులు పాల్గొన్నారు....

## మాజీ ఎమ్మెల్యే "అన్నా" పామూరుపల్లె సందర్శన...



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...శ్రీ రామాలయం ప్రతిష్ట అనంతర 45రోజు ఉత్సవం వేళ...

గ్రామస్తులతో మాటామంతీ.

గిద్దలూరు నియోజకవర్గం కొమరోలు మండలం పామూరుపల్లె గ్రామంలో 44రోజుల క్రితం జరిగిన.

శ్రీ రామాలయం ప్రతిష్ట నేపథ్యంలో ఈ రోజు (ఆదివారం) జరిగే ఉత్సవానికి గ్రామ పెద్దలు,ఆలయకమిటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు పామూరుపల్లె గ్రామాన్ని సందర్శించారు.

స్థానిక ప్రజలు ఆత్మీయంగా స్వాగతించారు.గ్రామస్తులను పేరు పేరునా పలకరించి వారి బాగోగులను వాకబు చేశారు.గిద్దలూరు నియోజవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు,పెద్దలు ఆయనతో భేటి అయ్యారు....

# ఇండికేటర్స్ ఉపయోగించడం మర్చిపోయారా..?



క్రైమ్ కౌంటర్ న్యూస్ ......ఉమ్మడి ప్రకాశం జిల్లా....ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆటో డ్రైవర్లు తమ ఆటోల ఇండికేటర్లు ఉపయోగించడం మర్చిపోయారా..? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. హైవేలలో మండల హెడ్ కోటర్స్ పరిధిలోని రహదారులలో ఆటోలు నడిపే డ్రైవర్లు కనీసం సైడ్ సిగ్నల్స్ ఉపయోగించకుండా తమ ఆటో లను మలువులు తిప్పుతున్నారు. ఇటువంటి సమయాలలో అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుస్తుంది. కనీసం మలుపు తిరిగే సమయంలో చేయి ఎత్తకపోవడం ఇండికేటర్ ఉపయోగించకపోవడం వంటివి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు....

# గిద్దలూరు లో మెడికల్ షాప్ ల బంద్ పోస్టర్ ఆవిష్కరణ



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....గిద్దలూరు పట్టణంలో శనివారం మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా ఒక్కరోజు పాటు అన్ని మెడికల్ దుకాణాలు బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ డిమాండ్ల సాధన మరియు సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అసోసియేషన్ హామీ ఇచ్చింది. ఈ బంద్‌కు సంఘీభావంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి మెడికల్ దుకాణదారుడు ఈ బంద్‌కు సహకరించాలని, అలాగే ప్రజలు కూడా సహకారం అందించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది....

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,స్థానిక కోటారెడ్డిభవన్ లో దళిత హక్కుల పోరాట సమితి కందుకూరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశం గద్దల రవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి తరాలు మారిన దళితుల బ్రతుకులు మారటం లేదని తినే తిండి పైన కట్టుకునే గుడ్డ పైన ఆంక్షలు విధిస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు చేయకుండా ప్రభుత్వాలు కాలయాపన చేయటం వల్ల దళిత గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా ఇప్పటికే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉన్నది. ఎన్నికల్లో దళితులు ఓట్లు రాబట్టుకోవటానికి అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచినక ఇచ్చిన హామీలను మర్చిపోతున్నటువంటి పాలకుల్ని గుర్తించుకొని మరల ఎన్నికలు వచ్చేటప్పుడు తగు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. అదేవిధంగా మహిళా సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు సుదర్శి రావమ్మ మాట్లాడుతూ ఎన్ని బతుకులు మారిన దళితుల బతుకులు మారవు అని అంబేద్కర్ జయంతులకు వారి ఆశయాలు కొనసాగిస్తామని మహాసభలు సాక్షిగా మాటలు చెప్పి తరువాత వారు చేసే పని వారు చేస్తున్నారని దళితులపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తన్న అంజయ్య, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి డి సురేష్ బాబు, తదితరులు పాల్గొని మాట్లాడినారు. అనంతరం కందుకూరు నియోజకవర్గం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా పొంతగాని మాధవ రావు, అధ్యక్షులు డి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నత్తా రామారావు, ఉపాధ్యక్షులుగా దాసరి రమేష్, డి కోటేష్, సహాయ కార్యదర్శిగా చదలవాడ సురేష్, డి మట్టయ్య, కోశాధికారిగా జమ్మలమడుగు రవి ను ఎన్నుకోవడం జరిగింది.

# నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన గౌ " ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... గిద్దలూరు నియోజకవర్గం, క్రిష్ణంశెట్టి పల్లి పంచాయతీ పరిధిలోని పెద్దచెరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని గౌ " ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి , రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన భవన నిర్మాణంతో స్థానిక పిల్లలకు, తల్లులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటుగా మండల నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు పెద్దచెరువు గ్రామ ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.....

# టి ఎస్ ఎంసెట్ ఫలితాల్లో బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ విజయం




క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,తెలంగాణ ఎంసెట్ 2026 ఫలితాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు కి చెందిన బి.ఆర్.ఆక్స్‌ఫర్డ్ ఐఐటిడిమెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు.మానికొండ హర్షిత్ చౌదరి: 842వ ర్యాంకు,అంజన్ సాయి కుమార్:5122వ ర్యాంకు,నూతలపాటి మధుసూదన్ రావు:6392వ ర్యాంకు, సత్యనారాయణ రెడ్డి: 8883వ ర్యాంకు సాధించటమే కాకుండా..వీరితో పాటు ఈ పరీక్షకు హాజరైన కాలేజీ విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో అర్హత సాధించి నూటికి నూరు శాతం ఫలితాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. కందుకూరు పట్టణంలో మరే ఇతర విద్యాసంస్థ సాధించలేని అరుదైన, చారిత్రాత్మక ఘనతను తమ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపక బృందం నిరంతర పర్యవేక్షణ, యాజమాన్యం అందించిన నాణ్యమైన విద్యాప్రమాణాల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. విజేతలైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్యాసంస్థల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్డన్ సెర్చ్

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మాదక ద్రవ్యాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు అసాంఘిక కార్యకలాపాల కట్టడిని లక్ష్యంగా చేసుకుని ఎస్పీవి. హర్షవర్ధన్ ఆదేశాల మేరకు డిఎస్పీ బాలసుబ్రమణ్యం అధ్వర్యంలో సర్కిల్ సిఐ అన్వర్ భాష, ఒంగోలు సబ్ డివిజన్ 5 మంది ఎస్సైలు , 40 మంది పోలీస్ సిబ్బంది, ఈగల్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏకలవ్యనగర్ కాలనీలోపరిసర ప్రాంతాల్లో ఆదివారంఉదయం'ఆపరేషన్ వజ్రా ప్రహార్'లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇళ్లు, దుకాణాలు, పాత ముద్దాయిల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. కొత్త వ్యక్తులు యొక్క వివరాలను సేకరించారు. సరైన పత్రాలు లేని 41 బైక్ లు, 1 ఆటో, 1 కార్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారి యొక్క వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలను తీసుకుంటున్నారు.

ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుబ్రమణ్యంమాట్లాడుతూ యువత ప్రజలు గంజాయి సహా అన్ని రకాల మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబ మరియు ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తి తన చర్యలపై నియంత్రణ కోల్పోయి అనేక అనర్థాలకు గురయ్యే ప్రమాదం ఉందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల కాల్స్‌కు స్పందించి ఓటీపీలు చెప్పవద్దనిహెచ్చరించారు.ఆన్‌లైన్ గేమ్స్,క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, ఆధార్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పే మోసగాళ్లను నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, ప్రజలతో కలిసి "మత్తుకు దూరంగా ఉండాలి -- మత్తు లేని సమాజాన్ని నిర్మిద్దాం" అనే ప్రతిజ్ఞ చేయించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాలు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులు, ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా డయల్ 112 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266 తెలియజేయాలని ప్రజలను కోరారు.

## పారిశ్రామిక లేఅవుట్‌లో అనుమతులు లేకుండా జరిపిన తవ్వకాలకు సంబంధించి ఏడు సంస్థలకు నోటీసులు

క్రైం కౌంటర్ న్యూస్,మే 17::పెందుర్తి మండలం గుర్రంపాలెంలో గల ఏపీఐఐసీ లేఅవుట్‌ను ఆనుకుని రెవెన్యూ భూముల్లో అక్రమంగా గ్రావెల్, మెటల్ తవ్వకాలు జరిగినట్టు అధికారుల తనిఖీల్లో నిర్ధారణ అయ్యింది. పారిశ్రామిక లేఅవుట్‌లో స్థలాలు పొందిన సంస్థలకు అవసరమైన గ్రావెల్, మెటల్ సరఫరా చేసేందుకు స్థానికంగా ఉన్న కొందరు ముఠాగా ఏర్పడి రెవెన్యూ భూములు అనుమతులు లేకుండా తవ్వకాలు జరిపారు. అదేమిని ప్రశ్నించిన సిబ్బందిని బెదిరించారు. అదే ప్రాంతంలో గల కొండను కూడా తవ్వేశారు. ఈ వ్యవహారంపై 'ఆంధ్రజ్యోతి'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో గనుల శాఖ అధికారులు, ఆ శాఖ విజయనగరం ప్రాంతీయ విజిలెన్స్ అధికారులు వారం కిందట రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఏపీఐఐసీ లేఅవుట్, దానికి ఆనుకుని రెవెన్యూ పరిధిలోని కొండను పరిశీలించారు.

3 లో






**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....ప్రకాశం జిల్లా.....**మేము గుర్తుంచుకుంటాం, మేము అవగాహనతో ముందుకు వెళతాం, మేము చర్య తీసుకుంటాం,అనే ఒకే లక్ష్యంతో ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు అందరం సమిష్టి కృషితో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిని సమూల నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల, ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని ప్రకాశం జిల్లా లెప్రసీ టి . బి మరియు ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి.బాలాజీ పేర్కొన్నారు ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం ( దిష )స్వచ్ఛంద సంస్థలు, ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఒంగోలు ప్రకాశం భవనం నుండి స్థానిక చర్చి సెంటర్ వరకు గత కొన్ని సంవత్సరాలుగా హెచ్ఐవి ఎయిడ్స్ మరణించిన వారికి ఆత్మ శాంతి కలిగించాలని వారి కుటుంబ సభ్యులకు మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని వాళ్లు ఆత్మస్థైర్యం కలిగిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి హెచ్ఐవి ఎయిడ్స్ మరణించిన వారికి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని ముందుగా జిల్లా లెప్రసీ టీ.బి మరియు ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ జి.బాలాజీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ జి.బాలాజీ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ మహమ్మారిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే సమాజంలో ప్రతి ఒక్కరు ఒక లక్ష్యంగా పెట్టుకుని ఈ వ్యాధి ఎలా సోకుతుంది వ్యాధి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అంశాల పైన క్షేత్రస్థాయి వరకు కళాశాలలో, గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది అని , అంతేకాకుండా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో మరణించిన కుటుంబాలుకు అన్ని విధాల అండదండలుగా ఉండి వారు ఆత్మస్థైర్యం కోల్పోకుండా చూడవలసిన బాధ్యత ఉందని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత వీడనాడాలని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వ్యాధి ప్రభావం కంటే సమాజంలో వారి పట్ల చూపించిన వివక్షత వల్లే మానసిక ధైర్యాన్ని కోల్పోయి, సమాజంలో మరియు కుటుంబ సభ్యులుచూపించే వివక్షతను భరించలేక ఆత్మహత్యలు చేసుకోవడం, మానసిక ఆందోళన గురై అనారోగ్యానికి గురై మరణిస్తున్నారని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఎవరు కూడా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపించకూడదని హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని ఎఆర్టి సెంటర్ ద్వారా మందులు తీసుకుని వాడుకోవడం ద్వారా వారి జీవితానికి ఎటువంటి ప్రమాదం ఉండదని పేర్కొన్నారు ఒంగోలు ఏ. ఆర్ టి సెంటర్ మెడికల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోసప్ శామ్యూల్ మాట్లాడుతూ హెచ్ఐవి, సిఫిలిస్, హైపటైటిస్.బి పూర్తిస్థాయిలో నిర్మూలించేంతవరకు ఒకే లక్ష్యంతో మనమందరం పనిచేయాలని తల్లి మరియు బిడ్డ రక్షించి వ్యాధులు లేని సమాజాన్ని నిర్మించుటముకొరకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ పట్ల వివక్షత విడనాడాలని వారికి ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేవిధంగా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూహెచ్ఐవి ఎయిడ్స్ జాతీయ టోల్ ఫ్రీ 1097పై హెచ్ ఐ వి ఎయిడ్స్ నియంత్రణ చట్టం 2017 పైన హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు ప్రభుత్వ ద్వారా అందేటటువంటి ఐ సి టి సి సెంటర్స్ మరియు ప్రభుత్వ అందించే ఉచిత వైద్య సేవలు గురించి అందరికీ అవగాహన కలిగించాల్సిన బాధ్యతుందని పేర్కొన్నారు ర్యాలీ తదనంతరం ప్రతిజ్ఞ నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్పాజిటివ్ నెట్ వర్క్ పీపుల్స్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు నరేంద్ర ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబంది, సి. ఎస్. వో ఎస్ సాయి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో స్వచ్ఛంద సంస్థ సినార్డ్,ప్రోగ్రాం మేనేజర్లు బి దుర్గ సురేంద్ర, ఎస్కే పీర్ భాష, వెంకటేశ్వర్లులింక్ వర్కర్స్ జిల్లా రిసోర్స్ జి.పర్సన్ స్వరూప్ కుమార్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ గ్రో స్వచ్ఛంద సంస్థ డ్యాప్కు వు లిడ్ సిబంది ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ నర్సింగ్ విద్యార్థులు ఏ. ఆర్ టి, ఐ సి టి సి సిబంది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు....

# నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రిలో పురోగతి

**క్రైం కౌంటర్ న్యూస్,మే 17:**స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో రోగులకు ఎన్టీఆర్ వైద్య సేవలు విస్తృతంగా అందుతున్నాయి. గత రెండేళ్లతో పోలిస్తే పురోగతి గణనీయంగా పెరిగింది. ఆస్పత్రికి వచ్చిన ప్రతీ కేసును ఈ పథకంలో చేయడం ద్వారా ఆస్పత్రి అభివృద్ధికి నిధులు సమకూర్చుతున్నారు.

స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో జనరల్ సర్జరీలు, చిన్న పిల్లల జబ్బులు, గైనికాలజీ సిజేరియన్లు, కడుపులో కణితి, గర్భసంచి ఆపరేషన్లు, ఎముకల శస్త్ర చికిత్సలు, ఈఎన్టీ విభాగంలో సర్జరీలు, కంటి ఆపరేషన్లు, జనరల్ మెడిసిన్లో మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో చికిత్సలు అందిస్తున్నారు. ఈ పథకంలో వైద్య సేవలు చేసినందుకు ఆయా ఆపరేషన్లకు ఎంత ఖర్చు అవుతుందో అది ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి ఏరియా ఆస్పత్రికి జమ చేస్తారు. ఈ విధంగా వచ్చిన నగదు 45, 55 నిష్పత్తిలో 45 శాతం వైద్య సేవలు అందించిన సిబ్బందికి, 55 శాతం ఆస్పత్రి అభివృద్ధికి జమ అవుతుంది. ఈ నిధులు ఆస్పత్రి అభివృద్ధికి వినియోగిస్తున్నారు.

నాలుగు నెలల్లో 6,556 మందికి చికిత్స

ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు నాలుగు నెలల వ్యవధిలో 6,556 మందికి చికిత్సలు అందించడం విశేషం. 2024 కంటే 2025లో వైద్య సేవల పురోగతి రెట్టింపు అయితే, 2026లో అంతకు మించి అభివృద్ధి కనిపిస్తోంది. 2024లో గైనికాలజీ విభాగంలో 1908, చిన్న పిల్లలకు 495, జనరల్ సర్జరీ 243, జనరల్ మెడిసిన్ 628, చర్మవ్యాధులు 97, ఎముకల ఆపరేషన్లు 107, ఈఎన్టీ 169, కంటి ఆపరేషన్లు 48.. మొత్తం 3695 మందికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. అదే విధంగా 2025లో గైనికాలజీ 2,526, చిన్నపిల్లలు 1,651, జనరల్ సర్జరీ 275, జనరల్ మెడిసిన్ 1,086, చర్మవ్యాధులు 113, ఎముకల శస్త్ర చికిత్సలు 251, ఈఎన్టీ 47, కంటి ఆపరేషన్లు 143.. మొత్తం 6,092 మందికి చికిత్సలు అందించారు. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు నాలుగు నెలల వ్యవధిలో ఏకంగా 6,556 మందికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో చికిత్స అందించారు. ఇందులో గైనికాలజీ విభాగంలో 2,993, చిన్నపిల్లలు 1,303, జనరల్ సర్జరీ 689, జనరల్ మెడిసిన్ 913, చర్మవ్యాధులు 126, ఆర్థోపెడిక్ 264, ఈఎన్టీ 72, కంటి ఆపరేషన్లు 196 చేశారు. రెండేళ్లలో వైద్య సేవలు పెరగడంతో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి వస్తున్న నగదు ప్రోత్సాహం కూడా అదే స్థాయిలో రావడం గమనార్హం. ఈ నిధులు ఆస్పత్రిలో అభివృద్ధి పనులకు, మరమ్మతులకు ఉపయోగిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారద తెలిపారు.




# కోడి పందేలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

**నలుగు పట్టివేత, రెండు కోళ్లు రెండు ఫోన్లు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం.**



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.....**ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీయస్., ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ భీమా నాయక్ , ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య మరియు సిబ్బంది దాడులు నిర్వహించారు. అక్రమ కోడి పందేల నిర్వహణపై ఒంగోలు టాస్ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పాడు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉప్పుగుంటూరు, ఉమ్మేవరం మధ్య నిర్వహించిన దాడిలో అక్రమంగా కోడి పందేలు నిర్వహిస్తున్న 4 వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు కోళ్ళు రెండు సెల్ ఫోన్లు 1 మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. వారిని చీ+ పాడు పోలీస్ స్టేషన్లో అప్పగించడం అయినది.....

---

ప్రస్తుతం తవ్వకాలు జరిపిన కొండ ఏపీఐఐసీకి చెందినది కాదని సంబంధిత అధికారి ఒకరు స్పష్టంచేశారు. గతంలో తమ లేఅవుట్లో ఉన్న కొండ నుంచి మట్టిని తవ్వి ప్లాట్లు చదును చేశారని, ప్రసుత్తం మాత్రం రెవెన్యూశాఖకు చెందిన కొండపై తవ్వకాలు జరుపుతున్నారని చెప్పారు. గుర్రంపాలెంలో గ్రావెల్, మట్టి, మెటల్ తవ్వకాలకు ఎవరూ ఎటువంటి అనుమతులు తీసుకోలేదని గనుల శాఖ డీడీ నరసింహారెడ్డి ఈ సందర్భంగా స్పష్టంచేశారు. తవ్వకాలు జరిగే ప్రాంతంపై నిఘా పెట్టాలని పోలీస్, రెవెన్యూ యంత్రాంగాన్ని కోరినట్టు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి తెలిపారు. ఇప్పటివరకూ ఎంత తవ్వారనేది త్వరలో కొలతలు వేసి నిర్ధారిస్తామని పేర్కొన్నారు.

ఏడు సంస్థలకు నోటీసులు

ఇదిలావుండగా గుర్రంపాలెం ఏపీఐఐసీ పారిశ్రామిక లేఅవుట్లో గతంలో అనుమతులు లేకుండా గ్రావెల్, మట్టి తవ్వకాలు జరిపిన ఏడు కంపెనీలకు గనుల శాఖ విజయనగరం ప్రాంతీయ విజిలెన్స్ అధికారులు నోటీసులు జారీచేశారు. ఇందులో ఎన్ఎస్ఆర్ ఇండస్ట్రీస్, ఏఎస్ స్టీల్ ట్రేడర్స్, ఎస్సార్ గ్రీన్ రీసోర్స్, మిక్సన్ పెట్రో కెమికల్స్, శ్రీమాతా ట్రేడింగ్ కంపెనీ, భవానీ స్టీల్ ప్రొఫైల్స్‌తోపాటు మరో రెండు కంపెనీలు ఉన్నాయి. నోటీసులకు కొన్ని కంపెనీలు సమాధానం ఇచ్చాయని గనుల శాఖ డీడీ తెలిపారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....**బాజినేని పల్లె శ్రీకాంత్ అనే వ్యక్తి కార్ డ్రైవర్ గా పని చేస్తూ ఉంటాడు బాగా మద్యం సేవించి చనిపోవాలని ఉద్దేశంతో తన ఫ్రెండ్ కు ఫోన్ చేసి రైల్వే ట్రాక్పై పడుకుని చనిపోతున్న అని చెప్పినాడు. గిద్దలూరు మండలం కృష్ణం శెట్టిపల్ల దిగువమెట్ట మధ్యలో ట్రాక్పై ఉండగా 112 కాలుకు ఫోన్ చేసి తెలియపరచగా వెంటనే గిద్దలూరు పోలీసు వారు మరియు రైల్వే ఎస్సై పిచ్చి రెడ్డి వెంటనే స్పందించి అతన్ని పట్టుకున్నారు..

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గేలా ... కేంద్రంలో చక్రం తిప్పండి

**చంద్రబాబుకు సూచన, వైసిపి మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,**




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.....**తాను కేంద్రంలో చక్రం తిప్పుతానని పదేపదే చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు కేంద్రంలో చక్రం తిప్పాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చెప్పుకుంటున్న, రష్యా తక్కువ ధరకే పెట్రోల్ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన కేంద్రంలోని మోడీ సర్కార్ కొనుగోలు చేయడం లేదని ఆయన విమర్శించారు. దీంతో పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని వెల్లడించాడు. రష్యా వద్ద తక్కువ ధరకే పెట్రోల్ కొనుగోలు చేసి దేశంలోని సామాన్యులపై పడే భారాన్ని తగ్గించేలా ప్రధాని మోడీపై సీఎం చంద్రబాబు ఒత్తిడి చేయాలని అయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ రాష్ట్రంలోని టిడిపి జనసేన ఎంపీల బలంపై ఆధారపడి నడుస్తోందని ఆయన వెల్లడించారు. ఆ బలంతో కేంద్రాన్ని ఒప్పించి రష్యా వద్ద పెట్రోల్ కొనుగోలుకు ఒప్పించి సామాన్యులపై భారం తగ్గించాలని చంద్రబాబుకు ఆయన సూచించారు. అలా చేయకపోతే కేంద్రంలో చక్రం తిప్పేది చంద్రబాబు కాదని కేవలం మోడీ చేతుల్లో ఆయన బంది అయ్యారని స్పష్టమైపోతుందని వెల్లడించారు.....

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు సిఐ కే.సురేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా...**గిద్దలూరు పట్టణంలో అర్బన్ సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించినారు.. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసుల నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్న పోలీసులు.మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు ఈ తనిఖీలలో ౫× అంకమ్మ రావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.....

# సినిమా



## అలాంటి వ్యక్తిని నా జీవితంలో చూడలేదు.

టాలీవుడ్ హాస్య నటుడు, కమెడియన్, హీరో, సహాయ నటుడు, విలన్ ఎలా ఏ పాత్రలోనైనా ఒదిగిపోయి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సునీల్. తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ఎంతో మంది జనాల హృదయాలు గెలుచుకున్నారు. ఇదిలా ఉంటే గతంలో ఓ ఇంటర్వ్యూలో సునీల్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. ఈ క్రమంలో సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరో గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆయన మరెవరో కాదు సూపర్ స్టార్ రజినీకాంత్. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 'సూపర్ స్టార్' అనగానే అందరికీ మొదటగా గుర్తొచ్చే పేరు రజినీకాంత్. కోట్ల సంఖ్యలో అభిమానులు, బాక్సాఫీస్‌ను షేక్ చేసే మార్కెట్, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్నప్పటికీ.. ఆయన వ్యక్తిత్వం మాత్రం ఎంతో సాధారణంగా ఉంటుంది. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో సునీల్ మాట్లాడుతూ రజినీకాంత్ గారి వ్యక్తిత్వం, ఆయన నడుచుకునే తీరు గురించి పంచుకున్న విషయాలు అందరి హృదయాలను టచ్ చేస్తున్నాయి.సినిమా సెట్స్‌లో ఎంత పెద్ద స్టార్ అయినా ప్రత్యేక వసతులు కోరుకోవడం సహజం. కానీ రజినీకాంత్ అలా కాదు. షూటింగ్ సమయంలో ఆయన అందరితో సమానంగా కలిసిపోతారు. క్యారవాన్ వదిలి బయటకు వచ్చి, సెట్స్‌లోని సాధారణ సిబ్బందితో కలిసి కింద కూర్చోవడానికి కూడా ఆయన ఏమాత్రం వెనుకాడరని అన్నారు. ఒక చెట్టు కిందో లేదా రాతి అరుగు మీదో సాదాసీదాగా కూర్చుని, యూనిట్ సభ్యులతో ముచ్చటించడం ఆయన గొప్పతనానికి నిదర్శమని చెప్పుకొచ్చారు. ఆయన అనుకుంటే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను కొనుగోలు చేయగలరు. కానీ, రజినీకాంత్ మెజారిటీ సమయం అంబాసిడర్ లేదా ఇన్నోవా వంటి సాధారణ వాహనాల్లో ప్రయాణించడానికే ఆసక్తి చూపిస్తారని తెలిపారు. ఆడి, బిఎమ్‌డబ్ల్యూ వంటి బ్రాండ్స్ కంటే కంఫర్ట్, సాధారణ జీవనశైలికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు.ఆయన అందరితో కలిసి భోజనం చేస్తారని, ఎక్కడైనా గట్టు కనబడితే అక్కడే వెళ్లి కూర్చుండిపోతారని పేర్కొన్నారు. లగ్జరీ కార్ల విషయంలోనూ రజినీకాంత్ నిరాడంబరత స్పష్టమవుతుంది. ఆడి కారును వద్దని, సాధారణ ఆర్టిస్టులకు ఉపయోగించే ఇన్నోవా కారు కావాలని ఆయన కోరారని సునీల్ వెల్లడించారు. అంబాసిడర్ కార్లు అందుబాటులో లేకపోవడంతో ఇన్నోవాను ఎంచుకున్నారని తెలిపారు. ఎంత స్టార్‌డమ్ పెరిగితే ఆయన అంతగా డౌన్-టు-ఎర్త్ అవుతారని, ఆయన సాధారణత్వం నిజంగా స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. కోట్ల ఆస్తులు, అంతటి స్టార్‌డమ్ ఉన్నా తలకెక్కించుకోకుండా, అందరినీ సమానంగా గౌరవించే గుణమే ఆయన్ను కేవలం ఒక నటుడిగానే కాకుండా, కోట్లాది మంది గుండెల్లో ఒక 'మహా మనిషి'గా నిలిపింది.



## మందార టీతో ఎన్నో లాభాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి, అలసట తగ్గింపు

వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి.

రక్తపోటు, గుండె ఆరోగ్యానికి మేలు

అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

బరువు తగ్గించడంలో ఉపయోగం

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.

మధుమేహం, రోగనిరోధక శక్తికి మద్దతు

కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో



సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది.

మందార టీ తయారీ విధానం

ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

## బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరొ ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

## ఓడితే ప్లే ఆఫ్స్ నుంచి ఔట్..?

మొత్తానికి ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు చేరుకోవడంతో ప్రతి మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటివరకు 60 మ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి కాగా, ప్లే ఆఫ్స్ రేసులో నిలవడమే లక్ష్యంగా జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఆదివారం (సూపర్ సండే) అభిమానులకు డబుల్ ధమాకా ఇవ్వడానికి సిద్ధమైంది. నేడు జరిగే రెండు కీలక మ్యాచ్‌లను ఓసారి చూద్దాం.

పంజాబ్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు..

మధ్యాహ్నం జరిగే మొదటి పోరులో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పరాజయాల భారంతో సతమతమవుతున్న పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది. ధర్మశాల వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు చావో రేవో లాంటిదే.

ఆర్సీబీ సమీకరణం: ప్రస్తుతం 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా ఉన్న బెంగళూరు, ఈ మ్యాచ్‌లో గెలిస్తే అధికారికంగా ప్లే ఆఫ్స్ చేరిన మొదటి జట్టుగా నిలుస్తుంది. ఒకవేళ ఇక్కడ ఓడినా, తదుపరి మ్యాచ్‌లో గెలిచి ముందడుగు వేసే అవకాశం ఉంది.

పంజాబ్ పరిస్థితి: వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే పంజాబ్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఖచ్చితంగా గెలవాల్సిందే. ఈరోజు ఓడిపోతే మాత్రం టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్లే.

టాస్: టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాయల్ ఛాలెంజరస్ బెంగళూరు జట్లు బ్యాటింగ్ చేయనుంది.

ఇరు జట్లు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయింగ్ : జాకబ్ బెథెల్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, వెంకటేష్ అయ్యర్, జితేష్ శర్మ(కెప్టెన్/కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, క్రునాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంపాక్ట్ ప్లేయర్లు: రసిఖ్ సలాం దార్, జోర్డాన్ కాక్స్, అభినందన్ సింగ్, స్వప్నిల్ సింగ్, కనిష్క్ చౌహాన్.

పంజాబ్ కింగ్స్ ప్లేయింగ్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), సూర్యాంశ్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.

పంజాబ్ కింగ్స్ ఇంపాక్ట్ ప్లేయర్లు: మార్కస్ స్టోయినిస్, జేవియర్ బార్ట్‌లెట్, విష్ణు వినోద్, ముషీర్ ఖాన్, ప్రవీణ్ దుబే




ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (రాత్రి 7:30)..

రాత్రి జరిగే రెండో మ్యాచ్‌లో ఫుల్ జోష్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టబోతోంది. ఈ మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.

రాజస్థాన్ వ్యూహం: ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకాలని పట్టుదలతో ఉంది.

ఢిల్లీ పట్టుదల: గత మ్యాచ్‌లో పంజాబ్‌ను ఓడించి మంచి ఫామ్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ప్లే ఆఫ్ రేసును మరింత ఉత్కంఠగా మార్చాలని చూస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 సంచిక : 172 సోమవారం 18- 05 - 2026 పేజీలు : 4 వెల. 2

**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349

## ఘనంగా జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ -ఏపీబీజేఏ ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభ





### జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, ఇళ్ల స్థలాలపై నేతల హామీలు
### జర్నలిస్టులపై జరుగుతున్నా దాడులపై ఖండన
### రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపిన నూతనంగా ఏర్పడిన ఏపీడబ్ల్యుజెఎఫ్-ఏపీబిజెఏ కమిటీలు

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మే 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఏపీడబ్ల్యూజేఎఫ్ -- ఏపీబీజేఏ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా 4వ మహాసభలు ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫెడరేషన్ నాయకుల మార్గదర్శకత్వంలో ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గ నాయకులు మహాసభను విజయవంతంగా నిర్వహించారు. మహాసభలో జిల్లా నాయకులు కలిమిశ్రీ అధ్యక్షత వహించి సభను ప్రారంభించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బి నాథన్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఫెడరేషన్ పునాదులు బలపడటంలో ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ప్రత్యేక చారిత్రాత్మక ప్రాధాన్యత ఉందన్నారు. ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ జర్నలిస్టు రామారావును ప్రత్యేకంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, ఏపీబీజేఏ కన్వీనర్ వై.ఎస్. శ్రీనివాస్, అలీమ్, రాష్ట్ర నాయకులు కాజావలి, ఆనంద్, ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ, మాజీ వైసీపీ ఎం ఎల్ ఏ మల్లాది విష్ణు జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, హౌసింగ్ పథకాలు, హెల్త్ కార్డుల సమస్యలపై మాట్లాడారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు.అలాగే తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల్లో జర్నలిస్టులకు రెండు సార్లు ఇంటి స్థలాలు కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, మూడోసారి కూడా ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనకు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం. రాఘవులు, నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ సల్మాన్, ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా శివకృష్ణ పెన్ను, డైరీ అందజేసి సత్కరించారు.

మహాసభలో పాల్గొన్న అల్తాఫ్ బాబా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు జీతభత్యాలు, ఇళ్ల స్థలాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే నిజాయితీ గల జర్నలిస్టులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందని తెలిపారు.

అలాగే కొండపల్లి మున్సిపాల్ చైర్మన్ చిట్టిబాబు,మున్సిపల్ కౌన్సిలర్ రావి ఫణి, ఏఎంసీ విజయవాడ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక, పాల్గొని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించారు. చిత్తూరు జర్నలిస్టు జగన్ మోహన్ హత్య ఘటన, ప్రజాశక్తి రిపోర్టర్‌పై జరిగిన దాడిపై మౌనం పాటించి నివాళులర్పించారు.

అనంతరం ఏపీడబ్ల్యుజేఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు

కె కలిమిశ్రీ ( సాంబశివరావు) (మల్లెతీగ),అధ్యక్షులు

ఎం శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి),ప్రధాన కార్యదర్శి ఎంబి. నాథన్(ప్రజాశక్తి),

కోశాధికారి చేబ్రోలు సురేష్ (సాక్షి),

ఉపాధ్యక్షులు ఏవి నారాయణ (ప్రజాశక్తి),జెవి శ్రీనివాసరావు (పున్నమి),ఎంవి నారాయణ (ప్రజాశక్తి),వై డి ఆనంద్ ( ఫోటో జర్నలిస్ట్ ),జె. వెంకట్రావు (ప్రజాశక్తి)

సహాయ కార్యదర్శులుగా

మరీదు చెన్నారావు (ఆంధ్రజ్యోతి)

విహెచ్ రాజు (ప్రజాశక్తి),ఏ బాబు (సాక్షి),లాల్ అహ్మద్ గౌస్ ( ప్రజాశక్తి),పి.వి. సుబ్రహ్మణ్యం (ఆంధ్రజ్యోతి),మహిళా కార్యదర్శి

ఎం లక్ష్మి జ్యోతిర్మయి (ప్రజాశక్తి),కమిటీ సభ్యులు జి.అంజయ్య (సాక్షి),పి మహభాష ( ప్రజాశక్తి),జి కిరణ్ బాబు (ఆంధ్రజ్యోతి),బోయి రవి ( ప్రజాశక్తి)

,టి శ్రీనివాసరావు (కోస్తా ప్రభ)

,చొప్పా రాఘవేంద్ర శేఖర్ (మల్లెతీగ),వేముల నాగరాజు (గళంన్యూస్),పల్లె నరేష్(భారత్ న్యూస్) అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ)జిల్లా కమిటీని కూడా ఎన్నుకున్నారు అధ్యక్షులు

కె రవికుమార్ (10 టీవీ),ప్రధాన కార్యదర్శి ఎం రాఘవులు ( ఎన్ టీవీ),జె ప్రసాద్ ( టీవీ 5),సెల్వరాజ్ ( సి ఛానల్ ),సహాయ కార్యదర్శి ఎస్ సాయికుమార్ (సిటీ న్యూస్)

,ఎం వెంకన్న ( మహా న్యూస్)

కమిటీ సభ్యులు రాజీవ్ రాజు (వే2 న్యూస్),షేక్ షాబాన్ ( ఐ త్రీ మీడియా)ఎం సురేష్ (స్వతంత్ర)

నూతనంగా ఎన్నికైన కామిటీలు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలుపగా తోటి జర్నలిస్టులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రైవేటు వద్దు, ప్రభుత్వ పాఠశాలే ముద్దంటున్న గ్రామస్థులు



### గూడెం' గుండెల్లో సర్కారు బడి!
### ఊళ్లోని 71 మంది విద్యార్థులూ ప్రభుత్వ బడుల్లోనే..

**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** తల్లిదండ్రులంతా ప్రైవేటు స్కూళ్ల వైపు పరుగులు పెడుతుంటే.. ఆ ఊరి ప్రజలు మాత్రం సర్కారు బడే ముద్దు అంటున్నారు. ఉ పాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల్లో కలిగిం చిన నమ్మకం, గ్రామస్థుల అండ.. వెరసి ఆ పాఠశా లను ఉన్నతంగా నిలబెట్టాయి. ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న విధానంపై నమ్మకం కలిగిన తల్లిదండ్రులు.. చక్కని చదువు మన ఊరి బడిలోనే దొరుకుతుండగా ఇక ప్రైవేటు బడి ఎందుకని నిర్ణయించుకున్నారు. తమ ఊళ్లోకి ఏ ప్రైవేటు స్కూల్ బస్సునూ రానిచ్చేది లేదంటూ నిర్ణయి ంచుకుని పిల్లలను ప్రభుత్వ బడికే పంపిస్తున్నారు. ఏలూరు జిల్లా ఉ ంగుటూరు మండలం కైకరం పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంలో ఈ విద్యాసంవత్సరంలో (2026-2027) ఐదేళ్లు నిండిన చిన్నారులు 8 మంది ఉ ండగా వీరందరిని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించారు. అలాగే మరో 33 మంది చిన్నారులు ఇదే పాఠశాలలో రెండు నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్నారు. గ్రామంలో ఆరు నుంచి పదో తరగతి చదివే మరో 30 మంది విద్యార్థులు సమీప కైకరం ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఇలా గ్రామంలోని మొత్తం విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించడం గమనార్హం.

గ్రామస్థుల సంకల్పం.. ఉపాధ్యాయుల అంకితభావం

రామన్నగూడెం కొల్లేరు ప్రాంతంలోని గ్రామం కావడంతో గ్రామస్థులు, పెద్దలు తమ ఊరి బడిని కాపాడుకోవాలని సంకల్పించి ఊరిలోని చిన్నారులందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించారు. ఇక్కడి టీచర్లు తోట రాజు, ఊడిమూడి సూరిబాబు అంకితభావంతో విద్యను బోధిస్తున్నారు. ప్రతినెలా పేరెంట్స్ మీటింగ్ పెట్టి పిల్లల సామర్థ్యాలను తెలియజేయడం వల్ల తల్లిదండ్రులకు పూర్తి నమ్మకం కలిగింది. పీటీఎంకు తల్లిదండ్రులంతా హాజరయ్యేలా చేయడంలో మొదటి విజయం సాధించామని ఆ ఉపాధ్యాయులు చెబుతున్నారు.నాణ్యమైన విద్య అందిస్తున్నారు ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయుల కృషి చేస్తున్నారు. ప్రతి నెలా జరిగే పేరెంట్స్ మీటింగ్‌లో మా పిల్లల టాలెంట్ మాకు తెలిసేలా చేస్తున్నారు. దాంతో గ్రామస్థులంతా, కలిసి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం.మా బాధ్యత పెరిగింది

మా పాఠశాలలో ఉద యం 8 గంటలకు ప్రైవేటు క్లాస్‌లతో ప్రారంభించి సా యంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నాం. హోంవర్క్ కూడా స్కూల్లో చేయించడం వల్ల తల్లిదండ్రులకు మాపై నమ్మకం పెరిగింది. కాన్వెంట్ కన్నా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇవ్వడం వల్లే తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగి అడ్మిషన్లు పెరిగాయి. ఊరి పిల్లలందరూ బడిలో చేరడంతో మాపై మరింత బాధ్యత పెరిగింది. పేరెంట్స్ మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొంటాం.

## విజయవాడ ఘటన నేపథ్యంలో
## సీఎస్ఆర్ఎంవోకు షోకాజ్ నోటీసులు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** బోధనాసుపత్రుల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పరిస్థితిపై యథాస్థితి నివేదిక ఇవ్వాలని సూపరింటెండెంట్లను ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. వివరణాత్మక నివేదికను సోమవారం నాటికి పంపాలని స్పష్టం చేశారు. 'ఆసుపత్రుల సూపరింటెండెంట్లు బయో మెడికల్ వ్యర్థాల తరలింపు విధానాన్ని వ్యక్తిగతంగా ప్రతిరోజూ నిశితంగా పరిశీలించాలి. వ్యర్థాలను స్టోరేజ్ రూముల నుంచి ఎప్పటికప్పు డు తొలగించాలి' అని ఆదేశించారు. విజయవాడ ప్రభుత్వ బోధనాసుపత్రులో శస్త్రచికిత్స అనంతరం రోగి నుంచి తొలగించిన కాలి భాగాన్ని శునకం నోట కరుచుకుని తిరగడా న్ని మంత్రి సీనియర్‌గా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పర్యవేక్షణ లోపం కింద సీఎ?సఆర్ఎంవోకు ఆసుపత్రి సూపరింటెండెంట్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. శానిటేషన్ ఉద్యోగిని విధుల నుంచి తప్పించారు. వ్యర్థాల తరలింపును నిర్వహిస్తున్న ప్రయివేటు సంస్థలకు నోటీసులు జారీ చేశారు.



## నేతలు, అధికారుల పొదుపు మంత్రం

క్రైం కౌంటర్ న్యూస్ మే 17: పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. కొందరు ఈ–బైక్, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. మరికొందరు సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. మంత్రి కొలుసు పార్థసారథి తన కాన్వాయ్‌లో ఒక్కటే వాహనం ఉండేలా చర్యలు తీసుకున్నారు. శనివారం ఎలక్ట్రికల్ కారులో విజయవాడ నుంచి ఏలూరు జిల్లా నూజివీడు క్యాంపు కార్యాలయానికి వచ్చారు. తన వ్యక్తిగత సిబ్బంది, గన్‌మెన్‌ను కూడా తన వాహనంలోనే తీసుకొచ్చారు. అక్కడి నుంచి స్థానిక బాపునగర్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎలక్ట్రికల్ బైక్‌ను స్వయంగా నడుపుతూ వచ్చారు.

ఆర్టీసీ బస్సులో మహిళా ఎమ్మెల్యే

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పొదుపు మంత్రం పాటించారు. శనివారం గుంటూరు జీటీ రోడ్డులోని తన నివాసం నుంచి సత్తెనపల్లిలోని గుజ్జర్లపూడి గ్రామానికి వెళ్లేందుకు పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు ఎమ్మెల్యేతో సెల్ఫీలు తీసుకొన్నారు. ఎమ్మెల్యే ఆధార్ కార్డు లేకుండా బస్సు ఎక్కడంతో టికెట్ తీసుకోవాల్సి వచ్చింది. గుజ్జర్లపూడి గ్రామంలో ఆమె దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

5 కి.మీ. సైకిల్‌పై కలిశెట్టి

'సేవ్ ఫ్యూయల్.. సేవ్ ఎన్విరాన్‌మెంట్' అనే నినాదంతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జమ్మూ కశ్మీర్‌లో శనివారం సైకిల్ చైతన్య యాత్ర చేపట్టారు. ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు శ్రీనగర్ వెళ్లిన ఆయన.. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజ్ బాగ్ నుంచి యూరో బ్రిడ్జి వరకు సుమారు 5 కిలోమీటర్లు స్వయంగా సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో అందరూ 'హ్యాట్సాఫ్.. అప్పలనాయుడు' అంటూ అభినందనలు తెలిపారు. ఇంధన పొదుపు విషయంలో ఇంతకుముందే అప్పలనాయుడు ఆదర్శంగా నిలిచారు. రెండేళ్ల కిందట ఎంపీగా గెలిచిన ఆయన పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లారు. దానిని ఒక అలవాటుగా చేసుకున్నారు.

పార్వతీపురంలో సైకిల్ ర్యాలీ

స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఐటీడీఏ పీవో వైశాలి సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. పార్వతీపురం మున్సిపల్ పార్కు నుంచి పట్టణ ప్రధాన రహదారి వరకు సుమారు కిలోమీటరు మేర సైకిల్ తొక్కి అందర్నీ ఉత్సాహపరిచారు. ప్రతి ఒక్కరూ బైక్‌లకు బదులుగా సైకిళ్లు వినియోగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. తప్పనిసరి పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు మాత్రమే వాహనాలు ఉపయోగించాలని కోరారు. ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గు చూపాలన్నారు. ఇళ్లలో ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాల వినియోగం కూడా తగ్గించాలని సూచించారు.

## మరోసారి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం



క్రైం కౌంటర్ న్యూస్ మే 17: రొయ్యల దాణా ధరల విషయంలో ఆక్వా రైతులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ సమస్యపై రైతులు, దాణా తయారీ సంస్థలు, మత్స్యశాస్త్రవేత్తలు, అధికారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తాజాగా కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రొయ్యల సాగు, ఉత్పత్తి, దాణా ధరలు, వినియోగం, ధరల పెంపు వంటి అంశాలను మత్స్యశాఖ కమిషనర్ రాంశంకర్‌నాయక్ ప్రస్తావించారు. ప్రస్తుత ధరలనే కొనసాగించాలని రైతులు కోరగా... ముడిపదార్థాల ధరల పెరుగుదలను సిబా శాస్త్రవేత్తలు వివరించారు. ఈ పెరుగుదల కారణంగా దాణా తయారీ వ్యయం సగటున కిలోకి రూ.31.03 వరకు పెరిగిందన్నారు. దాణా తయారీ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ ముడిసరుకుల ధరలు 20శాతం పైగా పెరిగాయని, దీనివల్ల టన్ను దాణా తయారీకి రూ.25.15 అదనపు భారం పడుతోందన్నారు. రొయ్యల దాణా ధరను కిలోకు రూ.25 నుంచి రూ.31కు పెంచాల్సి ఉందని, లేకపోతే తయారీ యూనిట్లు కొనసాగించలేమని తెలిపారు. దీనిపై రైతు ప్రతినిధులు అభ్యంతరం తెలిపారు. ముడిపదార్థాల ధరలు పెరిగినప్పుడు దాణా ధర పెంచుతున్న సంస్థలు, ధరలు తగ్గినప్పుడు.. ఆ ప్రయోజనాన్ని రైతులకు అందించడం లేదని వాపోయారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నిడుముక్కల శివశంకరరావు

### మైలవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టత
### మాజీ మంత్రి జోగి రమేష్ ను కలిసి ధన్యవాదాలు తెలిపిన శివశంకరరావు
### పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగాసత్కరించిన జోగి రమేష్

ఏపీ,మే 17(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నిడుముక్కల శివశంకరరావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో శివశంకర్‌రావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ తనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర బీసీ సెల్‌లో తన నియామకానికి మాజీ మంత్రి జోగి రమేష్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

మైలవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో జోగి రమేష్ విజయానికి తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను ఆయన కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన శివశంకరరావు ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగాసత్కరించారు జోగి రమేష్. ఈ కార్యక్రమంలో పలువురు మైలవరం



నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిడుముక్కల శివశంకరరావును అభినందించారు.

## 70 మీటర్ల మేర 6 అడుగులు వెడల్పు చేసిన టీటీడీ

క్రైం కౌంటర్ న్యూస్ మే 17: తిరుమలకు వెళ్లే అలిపిరి కాలినడక మార్గం విస్తరణ పనుల్లో తొలిదశను టీటీడీ పూర్తిచేసింది. లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి మోకాళ్లమిట్ట వరకు భక్తులు మొదటి ఘాట్‌రోడ్డులోనే దాదాపు 1.6 కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. రెండు నుంచి మూడు అడుగుల వెడల్పు మాత్రమే ఉండే ఈ ఇరుకైన మార్గంలో నడవడం చాలా ప్రమాదకరం. ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ ముందుకు సాగాలి. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. పక్కనే లోయ ఉన్న క్రమంలో టీటీడీ కూడా ఏమీ చేయలేని పరిస్థితి. ఈ క్రమంలో తొలిదశలో 70 మీటర్ల మేరకు విస్తరణ పనులను గత డిసెంబరులో ప్రారంభించి, ఇటీవల పూర్తిచేసింది. గతంలో రోడ్డుపక్కనే 3 అడుగులు వెడల్పున్న నడకమార్గం ప్రస్తుతం 6 అడుగులకు విస్తరించింది. ఈ మార్గంపై షెడ్డు నిర్మాణ పనులూ పూర్తయ్యాయి. దీంతో భక్తులు రోడ్డుపైకి వెళ్లే అవసరం లేకుండా నడకను కొనసాగిస్తున్నారు. మరోవైపు మార్గానికి అత్యంత లోతైన లోయ ఉన్న క్రమంలో విస్తరణ పనులు ఎలా చేపట్టాలనే అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు, తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్‌లో తారు రోడ్డు పనులు 90 శాతం పూర్తయ్యాయి. 2021 నవంబరు, డిసెంబరు నెలల్లో వచ్చిన భారీ వర్షాలు, డ్రైనేజీ పనులు, ఘాట్‌రోడ్ల వెంబడి క్రాష్‌బ్యారియర్ల ఏర్పాటు వంటి పనులతో రెండు ఘాట్‌రోడ్లు గుంతలమయంగా మారాయి. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఇబ్బంది



పడుతుండటాన్ని గుర్తించిన టీటీడీ అధికారులు ఈ రోడ్ల మరమ్మతుల కోసం దాదాపు రూ.10కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో పనులు గతేడాది పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి 23న మొదటి ఘాట్ రోడ్డు మరమ్మతులు ప్రారంభించారు. వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని 50 రోజుల్లోనే యుద్ధప్రాతిపదికన పనిచేసి పనులు కొలిక్కి తెచ్చారు. త్వరలో పెయింట్ వేసే పనులు చేపట్టి సైన్‌బోర్డులను ఏర్పాటు చేయనున్నారు.

## జనాభా పెంపునకు ప్రోత్సాహకాలు



క్రైం కౌంటర్ న్యూస్ మే 17: ఒకప్పుడు జనాభా నియంత్రణ కోసం ప్రచారం చేసిన తాను, ఇప్పుడు జనాభా పెంపును ప్రోత్సహిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇందులో భాగంగా, మూడో సంతానం కలిగిన వెంటనే రూ. 30 వేలు, నాలుగో బిడ్డకు రూ. 40 వేలు అందిస్తామని ఆయన ప్రకటించారు. "పిల్లలే మన అసలైన సంపద. జనాభా పెరిగితేనే భవిష్యత్తులో అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' ప్రజావేదిక కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఉత్తరాంధ్ర అభివృద్ధి, తల్లికి వందనం, భూముల ప్రక్షాళన తదితర అంశాలపై ఆయన కీలక ప్రకటనలు చేశారు. అదే సమయంలో వైసీపీపై విరుచుకుపడ్డారు. "గతంలో వైసీపీ పాలన ఒక ఉగ్రవాదం తరహాలో సాగింది. వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారు. దీపావళికి నరకాసురుడిని వధించినట్లుగానే, మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అరాచక శక్తులను తరిమికొట్టారు. నాడు కనీసం పారిశుధ్యాన్ని సైతం పట్టించుకోలేదు." అని మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "వైసీపీ హయాంలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగింది. గొడ్డలి పార్టీ అరాచకాలతో ప్రజల ఆస్తులకు ముప్పు ఏర్పడింది. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఏమరుపాటుగా ఉంటే ఈసారి గొడ్డలి ప్లస్ వస్తుంది. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని కుక్కలు చించిన విస్తరి చేశారు. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ఎక్కడా చెత్త ఎత్తే నాథుడే కనిపించేవాడు కాదు. 22ఏ జాబితాలోని భూములను మింగేశారు. అలాంటి విధ్వంసాల ప్రక్షాళన చేయడమే నా ముందున్న లక్ష్యాల్లో ఒకటి. రాష్ట్రంలో తిరిగి వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతా. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రీ–సర్వే ప్రక్రియ ద్వారా రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం.'సంక్షేమ కార్యక్రమాల అమలులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. అర్హులైన విద్యార్థులకు ఏటా రూ.15 వేలు అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం నాకు సంతృప్తిని ఇచ్చింది. భగవంతుడు కరుణించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే ఈ సాయాన్ని భవిష్యత్తులో మరింత పెంచుతాం. 'క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములకు పూర్తి భద్రత కల్పిస్తూ రీసర్వే చేపడుతున్నాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూవివాదాలు లేకుండా చేయడమే లక్ష్యం. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడం నా లక్ష్యం. ప్రసుత్తం రూ.3 లక్షలుగా ఉన్న తలసరి ఆదాయాన్ని అప్పటికి రూ. 54 లక్షలకు పెంచాలనే దిశగా అడుగులు వేస్తున్నాం. పీ 4 ద్వారా పేద కుటుంబాలకు అండగా ఉంటున్నాం."'గత ప్రభుత్వం వదిలేసిన చెత్తలో ఇప్పటికే 121 టన్నుల మేర చెత్తను తొలగించాం. జూన్ నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేస్తాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడం ద్వారా గ్రామాలను 'నెట్ జీరో వేస్ట్'గా మార్చడం నా లక్ష్యం. 2047 నాటికి గ్రీన్ కవర్‌ను 31.33 శాతం నుంచి 50 శాతానికి పెంచుతాం. ప్రతి నెల ఒకటో తేదీన నేరుగా నేనేప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నాను. రాష్ట్రంలో 24 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ఐటీ కంపెనీలను ఆకర్షిస్తున్నాం. రిలయన్స్, టీసీఎస్ తిరిగి ఏపీకి వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ప్రజలు బతుకుదెరువు కోసం బయటకు వలస వెళ్లడం కాకుండా, ఇతర ప్రాంతాల వారే ఇక్కడకు వలస వచ్చేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. శ్రీకాకుళం ముఖచిత్రం మారుస్తాం. భోగాపురం, ఎయిర్‌పోర్టు, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల రాకతో ఉత్తరాంధ్ర దశ మారిపోనుంది."ప్రజా వేదికపై 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' సాధనకు సంబంధించి ఇద్దరు విద్యార్థినులు చేయించిన ప్రతిజ్ఞ సభికులను విశేషంగా ఆకట్టుకుంది. కంబకాయ గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని భావనశ్రీ, బొరిగివలస గ్రామ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని రాజ్యలక్ష్మి వేదికపైకి వచ్చి గంభీరంగా ప్రతిజ్ఞ చదివారు. వారు చదువుతుండగా.. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, ఉన్నతాధికారులు, సభకు హాజరైన ప్రజలందరూ వారితో గొంతుకలిపారు. అనంతరం ఆ విద్యార్థినులు సీఎం పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. "ఏం చదువుతున్నారు? పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నారు?" అని కుశల ప్రశ్నలు వేశారు. ఒకరు కలెక్టర్ అవుదామని లక్ష్యంగా పెట్టుకున్నానని.. మరొకరు డాక్టర్ అవుదామనుకుంటున్నానని తెలిపారు. కాగా, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న పలువురిని ముఖ్యమంత్రి స్వయంగా సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న పి.జయంతికి సీఎం 'గ్రీన్ అంబాసిడర్', ఎం.ఢిల్లేశ్వరరావుకు 'స్వచ్ఛ రథం ఆపరేటర్' అవార్డును అందజేశారు. 'అమ్మ పెరటి తోట' పేరుతో సేంద్రియ సాగు చేస్తున్న మహిళా రైతు వై.రాజ్యలక్ష్మిని సీఎం ప్రత్యేకంగా అభినందించి, అవార్డును ప్రదానం చేశారు. కాగా, పంచాయతీరాజ్ వ్యవస్థలో ఉత్తమ సేవలందించిన అధికారులను సీఎం సత్కరించారు. 'పంచాయతీరాజ్ విత్ గుడ్ గవర్నెన్స్' (సుపరిపాలన) విభాగంలో విశేష సేవలు అందించిన అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సందీప్, అనకాపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) శ్రీనివాస్‌ను శాలువతో సత్కరించారు."పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన సూచనలను బాధ్యత గల పౌరులుగా అందరం పాటించి దేశానికి సహకరిద్దాం. వర్క్ ఫ్రం హోం అలవాటు చేసుకుని వీలైనంతవరకూ ఇంట్లో నుంచే పనిచేద్దాం. బంగారం కొనడం తగ్గిద్దాం. పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్‌లోనే ప్రయాణిద్దాం. వంట నూనెల వాడకం తగ్గిద్దాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం. మేడిన్ ఆంధ్రా, మేడిన్ ఇండియా బ్రాండ్లను కొనుగోలు చేద్దాం. టూరిజం కోసం విదేశీ పర్యటనల కంటే ఏపీలోని పర్యాటక ప్రాంతాలకు ప్రజలు వెళ్లాలి."

# విదేశాలకు వెళ్లే వారికి విమానయాన సంస్థల ఝలక్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** విమానాలు ఆకాశంలోకి ఎగరకుండానే ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఎంతో ముందుగా ప్రణాళికలు వేసుకొని విదేశాలకు వెళ్లాలనుకుని కంటున్న కలలకు గండికొడుతున్నాయి. వేసవి సెలవులను సరదాగా గడపాలనుకుని ముందుగానే విదేశాలకు టికెట్లు బుక్ చేసుకున్న వారు కొందరైతే... వివిధ దేశాల్లో ఉంటున్న పిల్లల వద్దకు వెళ్దామనుకొని ముందుగానే ప్లాన్ చేసుకొని టికెట్లు కొనుగోలు చేసిన వారు మరెందరో. వాళ్లలో 95 శాతం మందికి ప్రయాణానికి నాలుగైదు రోజుల ముందు 'మీరు ప్రయాణించాల్సిన విమాన సర్వీసు అనివార్య పరిస్థితుల్లో రద్దయింది' అంటూ ఆయా విమానయాన సంస్థల నుంచి మెసేజ్ వస్తోంది. ఆ వెనువెంటనే టికెట్ సొమ్ము రిఫండ్ అవుతోంది. అప్పటికే అన్నీ సిద్ధం చేసుకొని వుండడంతో మరో విమానానికి టికెట్ బుక్ చేసుకోవాలని ప్రయత్నించిన వాళ్లకు కళ్లు గిర్రున తిరుగుతున్నాయి. టికెట్ ధరలు దాదాపుగా మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగాయి. దీంతో ఉసూరంటూ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్న వారి సంఖ్య భారీగానే ఉంది. పశ్చిమ ఆసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన ఇంధనం ధర భారీగా పెరిగింది. విమాన సర్వీసులను నడపడానికి అయ్యే ఖర్చులో మేజర్ వాటా ఇంధనానిదే. ఈ నేపథ్యంలో పాత చార్జీలతో సర్వీసులను నడిపి నష్టాల బారిన పడలేక విమాన సర్వీసులనే రద్దు చేసుకుంటున్నాయి. దీంతో గన్నవరం, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దయింది సరే... మరో విమానంలో టికెట్ బుక్ చేసుకొని వెళ్దామంటూ టికెట్ ధర మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగింది. దీంతో చాలా మంది ఉసూరంటూ రద్దు చేసుకుంటున్నారు. విదేశాలకు వెళ్లే ప్రయాణికుల్లో అత్యధికులు గల్ఫ్ దేశాల నుంచి కనెక్టింగ్ ఫ్లైట్స్ బుక్ చేసుకున్న వారే ఉన్నారు. విజయవాడ విమానాశ్రయం నుంచి షార్జా ఫ్లైట్‌కు సింహభాగం బుక్ చేసుకున్నారు. షార్జా నుంచి దుబాయ్‌కు రోడ్డు మార్గాన చేరుకుని అక్కడి నుంచి అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాలకు కనెక్టింగ్ ఫ్లైట్స్ బుక్ చేసుకున్నారు. డైరెక్ట్ విమానాల కంటే ఇలా కనెక్టింగ్ ఫ్లైట్స్ ద్వారా చాలా ఖర్చు తగ్గుతుంది. గన్నవరం నుంచి కాకుండా శంషాబాద్ విమానాశ్రయం నుంచి కూడా నేరుగా దుబాయ్, కువైత్, అబూధాబీలకు విమాన టికెట్లను బుక్ చేసుకున్నారు. అక్కడి నుంచి ఆయా దేశాలకు టికెట్లను ముందస్తుగా బుకింగ్ చేసుకున్నారు. ఇప్పుడు గల్ఫ్ దేశాలకు విజయవాడ నుంచి వెళ్లే పరిస్థితి లేదు. షార్జా విమాన సర్వీసు రద్దు అయింది. హైదరాబాద్ నుంచి కూడా దాదాపుగా ఇంతే. కువైత్, అబూధాబీలకు కొన్ని విమానాలు నడుస్తున్నా.. పాత బుకింగ్స్ వల్ల నష్టపోవాల్సి వస్తోందన్న ఉద్దేశ్యంతో ప్రయాణ సమయం దగ్గరకు వచ్చే సరికి ఒక్కొక్కటిగా రద్దు చేసుకుంటున్నాయి. దీంతో విమానయాన సంస్థలను ఏమీ అనలేని పరిస్థితి ఏర్పడుతోంది. పోనీ, నేరుగా వెళదామనుకుంటే.. ప్రస్తుత ధరలు ఆందోళనలను కలిగిస్తున్నాయి. కువైట్ నుంచి అమెరికాకు రాక, పోక రూ.70 వేలకు బుక్ చేసుకున్న వారికి.. ఇప్పుడు అమెరికాకు నేరుగా వెళ్లటానికి వనవేలోనే రూ.2 లక్షల ధర చూపిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. ఈ ధరలను చూసి విదేశీ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. ఒక్కసారిగా మూడు రెట్లు పెరిగిన ధరలతో విమాన ప్రయాణం చేయలేక అల్లాడిపోతున్నారు.

# ప్రీపెయిడ్ బిల్లింగ్ విధానం అమలుకు సన్నాహాలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** విద్యుత్ వినియోగం, బిల్లింగ్‌లో పారదర్శకత, వినియోగదారుల్లో జవాబుదారీతనం పెంచేందుకు ప్రీపెయిడ్ బిల్లింగ్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వ కరెంటు సర్వీసులకు స్మార్ట్ మీటర్లు అమర్చారు. వాటిని ప్రీపెయిడ్ విధానంలోకి మార్చడమే తరువాయి. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో జూన్ 1 నుంచి ప్రీపెయిడ్ విధానానికి శ్రీకారం చుట్టనున్నారు. క్రమేణా వాణిజ్య, గృహ వినియోగదారులకూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటుచేసి, ప్రీపెయిడ్ విధానాన్ని అమలు చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు సిద్ధమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విద్యుత్ సర్వీసుల విద్యుత్ వినియోగం, బిల్లింగ్‌లో పారదర్శకతను పెంచేందుకు స్మార్ట్ మీటర్లను ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లుగా మార్చాలని డిస్కంలు నిర్ణయించాయి. ముందుగా.. ఇప్పటికే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులను ప్రీపెయిడ్‌గా మార్చనున్నారు. రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలోని కొన్ని ప్రభుత్వ సర్వీసులను ఇప్పటికే ప్రయోగాత్మకంగా ప్రీపెయిడ్ విధానంలోకి మార్చారు. ఇందులో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 925 సర్వీసులు ఉన్నాయి. డిస్కంల విద్యుత్ కొనుగోలు సామర్థ్యంపై ఒత్తిడి లేకుండా చేసేందుకు ప్రీపెయిడ్ మీటర్లను తప్పనిసరిగా అమర్చాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా డిస్కంలు ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాయి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రభుత్వ సర్వీసుల బకాయిల నుంచి వాటికి ఉపశమనం లభిస్తుంది. ఎస్పీడీసీఎల్ పరిధిలో 1.17 లక్షల ప్రభుత్వ సర్వీసుల నుంచి రూ.9,507 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. మిగిలిన డిస్కంలదీ అదే పరిస్థితి. ప్రీపెయిడ్ మీటరింగ్ ద్వారా విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవడంతో పాటు, విద్యుత్ పొదుపు, బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ మీటర్ల ద్వారా వినియోగదారుల్లో జవాబుదారీతనం మరింత పెరుగుతుంది. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆమోదించిన యూనిట్ ధరల ప్రకారం ప్రీపెయిడ్ విధానం ద్వారా



రోజువారీ విద్యుత్ వినియోగ చార్జీలను బ్యాలెన్స్ నుంచి మినహాయిస్తారు. ఆ బ్యాలెన్స్ నిర్దిష్ట కనిష్ఠ పరిమితి కంటే దిగువకు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు ఈ-మెయిల్/ఎ?సఎంఎస్ రూపంలో సమాచారాన్ని తెలియజేస్తారు. బ్యాలెన్స్ సున్నాకు చేరినప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. జూన్ 1 నుంచి ప్రీ-పెయిడ్ మీటర్లను అమల్లోకి తెచ్చేందుకు ఎస్పీడీసీఎల్ ఏర్పాట్లు చేస్తోంది. మిగిలిన డిస్కంలు కూడా ఇందుకు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు/ మున్సిపాలిటీలు, వాటర్‌వర్క్స్, వీధి దీపాలు తదితర సర్వీసులకు సంబంధించి ఎస్పీడీసీఎల్ పరిధిలో 1.17 లక్షల సర్వీసులు, సీపీడీసీఎల్ పరిధిలో 71,174, ఈపీడీసీఎల్ పరిధిలో 2.45 లక్షల సర్వీసులు ఉన్నాయి. వీటన్నింటినీ కొన్ని గ్రూపులుగా విభజించి.. ఈ-వ్యాలెట్ ద్వారా రీచార్జ్ సౌకర్యాన్ని కల్పిస్తారు. ఆయా విభాగాలు బిల్లింగ్ సైకిల్‌కు సంబంధించిన విద్యుత్ చార్జీలు, స్థిర చార్జీల అడ్వాన్సు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ప్రతినెలా 5వ తేదీలోగా ఆయా సంస్థలు చెల్లించాల్సిన అడ్వాన్స్ మొత్తం వివరాలను డిస్కంలు ఆర్థిక శాఖకు తెలియజేస్తాయి.

# పని ప్రదేశంలో సిగ్నల్స్ లేక వంతెన పైకి!



**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** ఆరు గంటల సమయం. సుమారు 20 మంది ఉపాధి కూలీలు కాకినాడ సమీప చీడిగ 216 బైపాస్ రోడ్డులోని కొవ్వూరు బ్రిడ్జి పైనుంచి కిందికి దిగుతున్నారు. అదే సమయంలో వెనక వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ నడిచి వెళుతున్న కూలీలను ఢీకొంది. ఆరుగురు మహిళలను ఢీకొని.. బ్రిడ్జి కుడివైపున ఉన్న రెయిలింగ్‌ను రాసుకుంటూ.. కూలీలను ఈడ్చుకుంటూ వెళ్లింది. రోడ్డంతా రక్తసిక్తమయ్యింది. నలుగురు మహిళా కూలీల శరీర భాగాలు ఛిద్రమయ్యాయి. మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. కాకినాడ జిల్లా.. కాకినాడ రూరల్ మండలం చీడిగలోని 216 బైపాస్ రోడ్డులో జరిగిన ఈ ఘోర ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడిగ గ్రామానికి చెందిన కొందరు ఉపాధి కూలీలు శనివారం ఉదయమే ఐదు గంటలకు తమ ఊరి సమీపంలోని కొవ్వూరు బ్రిడ్జి వద్ద గల పంట కాలువలో మట్టి తవ్వకాలు, పూడికతీత పనులకు వెళ్లారు. ఇటీవల ప్రభుత్వం.. ఉపాధి కూలీలకు లైవ్ లొకేషన్‌లో ముఖ ఆధారిత ఫొటో తీసుకునే విధానాన్ని తీసుకువచ్చింది. పనిని ప్రారంభించే ముందు.. పని ప్రాంతంలో కూలీల ఫొటో తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. అయితే వాళ్లు పని చేసే ప్రదేశంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్, సర్వర్ సమస్యలు ఉండడంతో, ఫొటో తీసుకునేందుకు 20 మంది కూలీలు ఎత్తుగా ఉన్న 216 బైపాస్ రోడ్డులోని కొవ్వూరు బ్రిడ్జిపైకి చేరుకున్నారు. అక్కడ ఫీల్డ్ అసిస్టెంట్ ముఖ ఆధారిత ఫొటో తీశాక, కూలీలు బ్రిడ్జి కుడివైపు నుంచి కిందకు దిగుతున్న సమయంలో తూరంగి నుంచి చీడిగ వైపు వస్తున్న టిప్పర్ లారీ వెనుక నుంచి అతి వేగంగా వచ్చి, ఆరుగురు మహిళలను ఢీకొంది. ఈ ప్రమాదంలో వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి(45), కాదా చిట్టెమ్మ (65), చెల్లూరి అన్నవరం(51) అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మట్టపర్తి అరుణకుమారి (48), పాలిక నాగమణి(55) తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసులు అంబులెన్సులో కాకినాడ జీజీహెచ్‌కు, అపోలో ఆసుపత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. డ్వామా పీడీ మధుసూధన్, ఎంపీడీవో పి.సతీశ్, పోలీసు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున, పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద రూ.4 లక్షలు అందిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే పంతం నానాజీ మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సొంత నిధులు అందజేశారు.

# త్వరలో అందుబాటులోకి మొబైల్ యాప్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** తూర్పు తీరంలో నాలెడ్జ్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా అన్నారు. నగర పోలీస్ కమిషనరేట్ అధికారులు అభివృద్ధి చేసిన 'వైజాగ్ సిటీ పోలీస్' వెబ్‌సైట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. '2000 సంవత్సరం ఆరంభంలో హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో ఇప్పుడు విశాఖ నగరం కూడా అదే మాదిరిగా అభివృద్ధి చెందుతోంది. భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, మోసం వంటి కేసుల్లో బాధితులు వైజాగ్ సిటీ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా పోలీస్ సేవలను పొందేలా సైట్‌కు రూపకల్పన చేశారు. ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేలా వెబ్‌సైట్‌ను రూపొందించిన సీపీ శంఖబ్రత బాగ్చికి అభినందనలు. మిగిలిన పోలీస్ యూనిట్‌ల అధికారులు కూడా దీనిని అమలు చేయడంపై దృష్టి పెట్టాలి. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్‌ను వాడుతున్నారు. శరీర అవయవాల్లో సెల్‌ఫోన్ కూడా ఒకటి అన్నట్టు మారిపోయింది. అందుకనే త్వరలో 'మొబైల్ యాప్' ద్వారా పోలీస్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి యత్నిస్తాం. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళలకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో శక్తి బృందాలు పనిచేస్తున్నాయి. ఏదైనా సమాచారం అందితే ఐదు నుంచి ఎనిమిది నిమిషాల్లో బాధితుల వద్దకు చేరుకుని సహాయం అందజేస్తున్నాయి. సైబర్ నేరాలను కట్టడి చేయడంపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. సైబర్ నేరగాళ్లు రోజుకొక తరహాలో మోసాలకు పాల్పడుతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఇప్పటికే రాష్ట్రస్థాయిలో 'సైబర్ వార్ రూమ్'ను అందుబాటులోకి తెచ్చాం. సైబర్ నేరాలకు గురైన బాధితులకు నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉండి సహాయం చేసేలా ఏర్పాట్లు చేశాం' అని డీజీపీ తెలిపారు. సీపీ శంఖబ్రతబాగ్చి మాట్లాడుతూ, 'డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సూచనతో నగరంలో డ్రగ్స్, గంజాయి నియంత్రణ, మహిళల భద్రతకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టాం. భవిష్యత్తులో నగర ప్రజల భద్రత, సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తాం' అని తెలిపారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీసులకు డీజీపీ సిల్వర్ డిస్క్ అవార్డులను డీజీపీ చేతులు మీదుగా అందజేశారు.

# నిప్పుల కొలిమిలా నగరం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 17:** ఒకప్పుడు వేసవి విడిది కేంద్రంగా పేరొందిన విశాఖపట్నం రానురాను వేడెక్కుతోంది. నగరీకరణ, పరిశ్రమల విస్తరణ, లక్షలకు చేరిన వాహనాలు...ఇలా అనేక అంశాలతో పెరిగిన కాలుష్యం కారణంగా ఏడాదిలో ఎక్కువ రోజులు వేడి వాతావరణం నెలకొంటోంది. వాతావరణ సమతుల్యం దెబ్బతినడంతోనే వర్షపాతంలో అసాధారణ తేడాలు నమోదవుతున్నాయని ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగం, కొట్టాయం ట్రిపుల్ ఐటీకి చెందిన ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు కలిసి చేసిన అధ్యయనంలో నిర్ధారణ అయ్యింది. అధ్యయన వివరాలు తాజాగా పలు పరిశోధక జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

నగరంలో వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చుతున్నాయని తాజా పరిశోధనల్లో వెల్లడైంది. ఇందుకోసం ఏయూ, కొట్టాయం ట్రిపుల్ ఐటీ నిపుణులు 1991 నుంచి 2019 వరకు సుమారు 30 సంవత్సరాల వివరాలు సేకరించి విశ్లేషణ చేశారు. వేసవిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 35.6 డిగ్రీల నుంచి 37 డిగ్రీలకు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 27.1 నుంచి 28.1 డిగ్రీల వరకు పెరిగాయి. ఈ పెరుగుదలతో నగరంలో 'హీట్ ఐలాండ్'ల సంఖ్య పెరుగుతున్నట్టు స్పష్టమవుతుంది. కాంక్రీట్ నిర్మాణాలు, మట్టి రోడ్లు బదులు సిమెంట్ రోడ్లు, పరిశ్రమల్లో ఉత్పత్తి సామర్థ్యం పెరగడం, భూ వినియోగ మార్పులు, తీరప్రాంతంలో భౌగోళిక లక్షణాలు కలిసి నగరంలో ప్రత్యేకమైన సూక్ష్మ వాతావరణ (మైక్రో క్లైమేట్) మార్పులను తీసుకువస్తున్నాయని గుర్తించారు. దీని ప్రభావంతో పగటిపూటే కాకుండా రాత్రిపూట వాతావరణం చల్లబడకుండా ఉండేలా మార్పులు చెందుతున్నాయని పరిశోధనల్లో వెల్లడైంది.

గాజువాక, స్టీల్‌ప్లాంటు, ఎయిర్‌పోర్టు ప్రాంతాలు ప్రధాన హీట్ ఐలాండ్లుగా మారాయి. ఇవి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలుగా మారుతున్నార్ను. దీనికి విరుద్ధంగా పద్మనాభం వంటి గ్రామీణ ప్రాంతాలు తక్కువ ఉష్ణోగ్రతలతో చల్లగా ఉంటున్నాయి. ఈ అధ్యయనం నగర, గ్రామీణ ప్రాంతాల మధ్య వాతావరణంలో మార్పులను తెలియజేస్తోంది. వర్షపాతం విషయంలోనూ గణనీయమైన మార్పులు వచ్చినట్టు వెల్లడైంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఒకే నెలలో 135 నుంచి 158 మి.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేశారు. భారీవర్షం కురిసిన సమయంలో మురుగు కాల్వలు పొంగి పొర్లి లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలతో పాటు తేమ కూడా పెరిగినట్టయితే ప్రజల్లో ఆరోగ్య సమస్యలు (ముఖ్యంగా వృద్ధులు, పిల్లల్లో) తలెత్తే అవకాశం ఉందని గుర్తించారు. పెరుగుతున్న నగరీకరణ, పరిశ్రమలు, భూ వినియోగ మార్పులతో పట్టణంలో వరదలు, వడగాడ్పులు, నీటి సమస్యలు పెరిగే అవకాశం ఉందని విశ్లేషించారు. పరిశోధనల్లో ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం ఆచార్యుడు గుర్రం మురళీకృష్ణతోపాటు సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ శివపార్వతి, అంజు యజ్జల, రాజేశ్వరి ఎరసాలలో భాగస్వామ్యులయ్యారు.

పెరుగుతున్న వాతావరణ మార్పులను తట్టుకునేలా చర్యలు ఆచార్య గుర్రం మురళీకృష్ణ, ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం వాతావరణ మార్పులు ఇప్పటికే నగరంపై ప్రభావం చూపుతున్నాయని అధ్యయనంలో వెల్లడైంది. గడచిన మూడు దశాబ్దాలుగా కాంక్రీట్ నిర్మాణాలు, పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యం పెరగడం, కాలనీల విస్తరణ, పచ్చదనం తగ్గడంతో వాతావరణం వేడెక్కుతుంది. దీంతో ఉష్ణాన్ని నిల్వ చేసుకునే గుణం పెరిగి ఆకస్మికంగా భారీవర్షాలకు నగరం ప్రభావితమవుతుంది. ఇటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పచ్చదనం పెంపు, సుస్థిర పట్టణ ప్రణాళిక అమలు, వర్షపు నీటి నిర్వహణ, హీట్ మిటిగేషన్ చర్యలు తక్షణమే అమలు చేయాలి.

## సినిమా



# అలాంటి వ్యక్తిని నా జీవితంలో చూడలేదు.

టాలీవుడ్ హాస్య నటుడు, కమెడియన్, హీరో, సహాయ నటుడు, విలన్ ఎలా ఏ పాత్రలోనైనా ఒదిగిపోయి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సునీల్. తెలుగు, తమిళంలో బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ఎంతో మంది జనాల హృదయాలు గెలుచుకున్నారు. ఇదిలా ఉంటే గతంలో ఓ ఇంటర్వ్యూలో సునీల్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. ఈ క్రమంలో సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరో గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆయన మరెవరో కాదు సూపర్ స్టార్ రజినీకాంత్. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 'సూపర్ స్టార్' అనగానే అందరికీ మొదటగా గుర్తొచ్చే పేరు రజినీకాంత్. కోట్ల సంఖ్యలో అభిమానులు, బాక్సాఫీస్‌ను షేక్ చేసే మార్కెట్, ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్నప్పటికీ.. ఆయన వ్యక్తిత్వం మాత్రం ఎంతో సాధారణంగా ఉంటుంది. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో సునీల్ మాట్లాడుతూ రజినీకాంత్ గారి వ్యక్తిత్వం, ఆయన నడుచుకునే తీరు గురించి పంచుకున్న విషయాలు అందరి హృదయాలను టచ్ చేస్తున్నాయి.సినిమా సెట్స్‌లో ఎంత పెద్ద స్టార్ అయినా ప్రత్యేక వసతులు కోరుకోవడం సహజం. కానీ రజినీకాంత్ అలా కాదు. షూటింగ్ సమయంలో ఆయన అందరితో సమానంగా కలిసిపోతారు. క్యారవాన్ వదిలి బయటకు వచ్చి, సెట్స్‌లోని సాధారణ సిబ్బందితో కలిసి కింద కూర్చోవడానికి కూడా ఆయన ఏమాత్రం వెనుకాడరని అన్నారు. ఒక చెట్టు కిందో లేదా రాతి అరుగు మీదో సాదాసీదాగా కూర్చుని, యూనిట్ సభ్యులతో ముచ్చటించడం ఆయన గొప్పతనానికి నిదర్శమని చెప్పుకొచ్చారు. ఆయన అనుకుంటే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను కొనుగోలు చేయగలరు. కానీ, రజినీకాంత్ మెజారిటీ సమయం అంబాసిడర్ లేదా ఇన్నోవా వంటి సాధారణ వాహనాల్లో ప్రయాణించడానికే ఆసక్తి చూపిస్తారని తెలిపారు. ఆడి, బిఎమ్‌డబ్ల్యూ వంటి బ్రాండ్స్ కంటే కంఫర్ట్, సాధారణ జీవనశైలికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు.ఆయన అందరితో కలిసి భోజనం చేస్తారని, ఎక్కడైనా గట్టు కనబడితే అక్కడే వెళ్లి కూర్చుండిపోతారని పేర్కొన్నారు. లగ్జరీ కార్ల విషయంలోనూ రజినీకాంత్ నిరాడంబరత స్పష్టమవుతుంది. ఆడి కారును వద్దని, సాధారణ ఆర్టిస్టులకు ఉపయోగించే ఇన్నోవా కారు కావాలని ఆయన కోరారని సునీల్ వెల్లడించారు. అంబాసిడర్ కార్లు అందుబాటులో లేకపోవడంతో ఇన్నోవాను ఎంచుకున్నారని తెలిపారు. ఎంత స్టార్‌డమ్ పెరిగితే ఆయన అంతగా డౌన్-టు-ఎర్త్ అవుతారని, ఆయన సాధారణత్వం నిజంగా స్ఫూర్తిదాయకమని చెప్పుకొచ్చారు. కోట్ల ఆస్తులు, అంతటి స్టార్‌డమ్ ఉన్నా తలకెక్కించుకోకుండా, అందరినీ సమానంగా గౌరవించే గుణమే ఆయన్ను కేవలం ఒక నటుడిగానే కాకుండా, కోట్లాది మంది గుండెల్లో ఒక 'మహా మనిషి'గా నిలిపింది.



# మందార టీతో ఎన్నో లాభాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి, అలసట తగ్గింపు

వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి.

రక్తపోటు, గుండె ఆరోగ్యానికి మేలు

అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

బరువు తగ్గించడంలో ఉపయోగం

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.

మధుమేహం, రోగనిరోధక శక్తికి మద్దతు

కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో



సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది.

మందార టీ తయారీ విధానం

ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

# బొప్పాయి కొనుగోలు చేసే ముందు ఈ విషయాలు గుర్తుపెట్టుకోండి



మార్కెట్‌లో కనిపించే నారింజ రంగు బొప్పాయిలన్నీ అసలైనవి కావు. సహజంగా పండిన బొప్పాయిలు సాధారణంగా పసుపు, ఆకుపచ్చ రంగుల మిశ్రమంతో ఉంటాయి. రసాయనికంగా పండించిన బొప్పాయిలు అసాధారణంగా అందంగా, మచ్చలు లేకుండా అంతా ఒకే రంగులో కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా హానికరం. చెట్టు మీద పండిన బొప్పాయి తొక్క ఎప్పుడూ పూర్తిగా నునుపుగా లేదా జిడ్డుగా ఉండదు. దానిపై చిన్న నల్లటి మచ్చలు ఉంటాయి. అదే కార్బైడ్‌లో పండించిన బొప్పాయి ఉపరితలం చాలా నునుపుగా ఉండి, పసుపు రంగులో పండు మొత్తం ఏకరీతిగా కనిపిస్తుంది. మోసపోకుండా ఉండటానికి కొనుగోలు చేసేటప్పుడు తొక్క ఆకృతిని జాగ్రత్తగా గమనించడం చాలా ముఖ్యం.

సహజంగా పండిన బొప్పాయికి దాని స్వంత తియ్యని సువాసన ఉంటుంది. కానీ రసాయనికంగా పండించిన బొప్పాయిలకు సహజమైన సువాసన ఉండదు. కొన్నిసార్లు చేదు వాసన కూడా వస్తుంది. అందువల్ల కొనే ముందు కాయ వాసన చూడటం మరో ముఖ్యమైన చిట్కా. బొప్పాయి మెత్తదనాన్ని దాని గుంటలున్న వైపున తేలికగా నొక్కి పరీక్షించండి. సహజంగా పండిన బొప్పాయిలు అన్ని వైపులా సమానంగా మెత్తగా, రసవంతంగా ఉంటాయి. కృత్రిమంగా పండించిన బొప్పాయిలు బయట పసుపు రంగులో కనిపించినప్పటికీ, లోపల చాలా గట్టిగా ఉంటాయి. అందువల్ల అవి తినడానికి అంత రుచిగా ఉండవు. సహజంగా పండిన పండు కాండం, దాని చుట్టూ ఉండే భాగం సాధారణంగా కొద్దిగా మెత్తగా, ముడతలు పడి ఉంటుంది. ఒకవేళ బొప్పాయి పండు ప్రకాశవంతమైన రంగులో ఉండి, దాని కాండం చాలా గట్టిగా ఉంటే అది రసాయన ప్రక్రియ ద్వారా పండించబడిందని అర్థం చేసుకోవాలి. కృత్రిమంగా పండించిన పండు కాండం భాగం ఎప్పుడూ సహజంగా ఎండిపోదు.

బొప్పాయిని కోసినప్పుడు దాని గింజలు నల్లగా ఉండి, జెల్లీ లాంటి పొరతో కప్పబడి ఉంటే అది సహజమైన పండుగా గుర్తించాలి. కార్బైడ్‌తో పండించిన బొప్పాయి గింజలు సాధారణంగా తెల్లగా లేదా అపరిపక్వంగా ఉంటాయి. ఎందుకంటే ఆ పండు సహజంగా పోషణ పొందడానికి సమయం ఉండదు. గింజల రంగును చూడగానే అసలైనదానికి, నకిలీదానికి మధ్య తేడా స్పష్టంగా తెలుసుకోవచ్చు. సహజంగా పండిన బొప్పాయి లోపలి భాగం ముదురు నారింజ రంగులో ఉండి, ప్రతి భాగం మెత్తగా, రసవంతంగా ఉంటుంది. కానీ రసాయనాలతో శుద్ధి చేసిన బొప్పాయిని కోసినప్పుడు, దాని లోపలి భాగం పాలిపోయి చాలా గట్టిగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ రకమైన బొప్పాయి రుచి చప్పగా, ఏమాత్రం తీపి లేకుండా ఉంటుంది. ప్రకారం కార్బైడ్ నుండి విడుదలయ్యే వాయువు శరీరానికి చాలా ప్రమాదం. ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, కేవలం దాని రూపాన్ని చూసి కాకుండా దాని నాణ్యతను బట్టి సరైన బొప్పాయిని కొనుగోలు చేయండి. తద్వారా మీ కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

# ఓడితే ప్లే ఆఫ్స్ నుంచి ఔట్..?

మొత్తానికి ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ ముగింపునకు చేరుకోవడంతో ప్రతి మ్యాచ్ ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటివరకు 60 మ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి కాగా, ప్లే ఆఫ్స రేసులో నిలవడమే లక్ష్యంగా జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఆదివారం (సూపర్ సండే) అభిమానులకు డబుల్ ధమాకా ఇవ్వడానికి సిద్ధమైంది. నేడు జరిగే రెండు కీలక మ్యాచ్‌లను ఓసారి చూద్దాం.

పంజాబ్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు..

మధ్యాహ్నం జరిగే మొదటి పోరులో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పరాజయాల భారంతో సతమతమవుతున్న పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది. ధర్మశాల వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు చావో రేవో లాంటిదే.

ఆర్సీబీ సమీకరణం: ప్రస్తుతం 16 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా ఉన్న బెంగళూరు, ఈ మ్యాచ్‌లో గెలిస్తే అధికారికంగా ప్లే ఆఫ్స్ చేరిన మొదటి జట్టుగా నిలుస్తుంది. ఒకవేళ ఇక్కడ ఓడినా, తదుపరి మ్యాచ్‌లో గెలిచి ముందడుగు వేసే అవకాశం ఉంది.

పంజాబ్ పరిస్థితి: వరుసగా 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయింది. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే పంజాబ్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఖచ్చితంగా గెలవాల్సిందే. ఈరోజు ఓడిపోతే మాత్రం టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్లే.

టాస్: టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో రాయల్ ఛాలెంజరస్ బెంగళూరు జట్టు బ్యాటింగ్ చేయనుంది.

ఇరు జట్లు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయింగ్ : జాకబ్ బెథెల్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, వెంకటేష్ అయ్యర్, జితేష్ శర్మ(కెప్టెన్/కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, క్రునాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంపాక్ట్ ప్లేయర్లు: రసిఖ్ సలాం దార్, జోర్డాన్ కాక్స్, అభినందన్ సింగ్, స్వప్నిల్ సింగ్, కనిష్క్ చౌహాన్.

పంజాబ్ కింగ్స్ ప్లేయింగ్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), సూర్యాంశ్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.

పంజాబ్ కింగ్స్ ఇంపాక్ట్ ప్లేయర్లు: మార్కస్ స్టోయినిస్, జేవియర్ బార్ట్‌లెట్, విష్ణు వినోద్, ముషీర్ ఖాన్, ప్రవీణ్ దుబే




ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (రాత్రి 7:30)..

రాత్రి జరిగే రెండో మ్యాచ్‌లో ఫుల్ జోష్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టబోతోంది. ఈ మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.

రాజస్థాన్ వ్యూహం: ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకాలని పట్టుదలతో ఉంది.

ఢిల్లీ పట్టుదల: గత మ్యాచ్‌లో పంజాబ్‌ను ఓడించి మంచి ఫామ్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ప్లే ఆఫ్ రేసును మరింత ఉత్కంఠగా మార్చాలని చూస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.